


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 12 ఫిబ్రవరి 2025 | 13 పేజీలు






# క్రిప్టో "మాయ"

- కరోనాకు మించిన కష్టకాలం, కుదేలవుతున్న వ్యాపారాలు
- జగిత్యాల జిల్లాలో వందల కోట్లల్లో పెట్టుబడులు
- మొన్నటి వరకు జగిత్యాల... ఇప్పుడు కోరుట్ల
- సౌదీ అరంకోల్‌లో పని చేసేవారినుండి భారీ పెట్టుబడులు
- పోలీసులు అవగాహన కల్పించిన ఆగనీ క్రిప్టో



సూర్య కోరుట్ల నియోజకవర్గం

సాంకేతికత పెరుగుతున్న కొద్ది ప్రజల్లో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు ఆర్జించాలనే కోరికలు ఎక్కువ అవుతున్నాయి. అందుకే అన్లైన్ ఆప్‌ల్లో పెట్టుబడులు అధికంగా పెట్టి తీరా మోసపోయాకా లబోదిబో మంటున్నారు. ఈ మద్యకాలంలో అన్లైన్ ఆప్‌లు ప్రజలను ఆకర్శించేందుకు కొత్త కొత్త పుంతాలు తొక్కుతున్నాయి,వాటిని నమ్మి నట్టేట మునగడం ప్రజల వంతైతుంది..... 2లో...

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన

## కుల గణన దేశానికే మార్గదర్శకం

- బిజేపి కులగణనను వ్యతిరేకిస్తు అపిడపిట్ ధాఖలు చేసింది
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే మార్గ దర్శకం అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపిలకు కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఎప్పుడో స్పష్టం చేశారు ఎవరి లెక్క ఏంటో తేలాలని,బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే రాంగ్ డైరెక్షన్ లో పోయేలా ఈ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయి అని అన్నారు.బిజేపి కులగణనను వ్యతిరేకిస్తు అపిడపిట్ ధాఖలు చేసింది అని అన్నారు. మొన్నటి సర్వేలో పాల్గొనని వారు కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కు ఫామ్‌లు పంపుతు న్నాం..మేము ప్రణాళిక సంఘం ఆద్వర్యంలో కులగణన సర్వే చేశాం.. మీ వివరాలు ఇప్పుడైనా ఇవ్వండి...అప్పుడే మీకు మాట్లాడే అవకాశం ఉంటుంది.సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే అర్హత హక్కు లేదు అని అన్నారు.బిజేపి కి చేతనైతే దేశవ్యాప్త సర్వే చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి (మిగతా 2లో)



బహుజన జెండా పట్టిన

## ప్రసన్న హరికృష్ణ

- బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా నామినేషన్
- చివరి నిమిషంలో బీఎస్పీ పార్టీలో చేరిన ప్రసన్న హరికృష్ణ
- బిసి, బహుజనుల సంక్షేమమే ధ్యేయమంటున్న హరికృష్ణ

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో




## విద్యార్థులకు పాఠాలు చెప్పిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్

- రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి?
- విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- నర్మాల తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ

సూర్య గంభీరావుపేట 2లో...



# క్రిప్టో "మాయ"




**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

**- క్రిప్టో కరెన్సీ యూ బిట్ కాయిన్‌లో పెట్టుబడులు...**

జగిత్యాల జిల్లా కేంద్రంలో గత ఆరునెలలుగా ఆన్లైన్ లో పెట్టుబడులు పెట్టి మోసపోయినవారు పోలీసులను ఆశ్రయించటం చూసాం,ఇప్పుడు ఆ పెట్టుబడులకు కోరుట్ల,మెట్ పల్లిలు కేంద్రాల య్యాయి,రోజులో వేలల్లో సంపాదన వస్తుందని నమ్మి లక్షల్లో పెట్టుబడులు పెట్టినవాళ్లు కోకొల్లలుగా ఉన్నారు.

**- కుదేలైన వ్యాపారాలు, లబోదిబోమంటున్న బాధితులు..**

సాధారణంగా కోరుట్ల ప్రాంతంలో సంవత్సరంలో ఒక నెల రెండు నెలలు మినహాయిస్తే మార్కెట్ ఎప్పుడు ఉంటుంది,ఈ ప్రాంతంలో అత్యధికంగా గల్ఫ్ వెళ్లినవారు ఉండటంతో మార్కెట్ లో డబ్బులు అటూ...ఇటూ మారుతూ ఉంటాయి, కరోనా కష్టకాలంలో కూడా ఈ ప్రాంతంలో మార్కెట్ ఇబ్బంది కలగలేదు,కానీ గత రెండు నెలలుగా మర్కెట్ పూర్తి బలహీనపడింది,ఒక్క రైతుల వద్దనుండి తప్పా ఇతర ఎక్కడినుండి డబ్బులు చేతులు మారటం లేదు,దీంతో చిరు వ్యాపారులనుండి బడా వ్యాపారుల వరకు తీవ్రమైన ఇబ్బంది నెలకొంది,ఒకప్పుడు రియల్ ఎస్టేట్ కు కోరుట్ల ప్రాంతంకు పెట్టింది పేరు అలాంటి రియల్ ఎస్టేట్ కూడా పతనం కావడం కోసమెరుపు, రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడిన వారు ఇప్పుడు ఏం చేయాలో తెలియక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు, మార్కెట్ ఎప్పుడు కళకళలాడుతూ ఉండేది కానీ ఇప్పుడు బోసిపోయినట్టు కనిపిస్తుందని ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేము అని వ్యాపారస్తులు తెలుపుతున్నారు, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నప్పుడు మార్కెట్లో డబ్బులు కావాలంటే దొరకడం లేదని ఉన్న డబ్బులు అంతా ఎక్కడో పెట్టారో తెలియదని వాపోతున్నారు, ఇదిలా ఉంటే కోరుట్ల నియోజకవర్గంలో దాదాపుగా 300 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం, లక్ష మొదలు 50 లక్షల వరకు ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టారు, సౌదీలోని అరంకోల్ కంపెనీలో పని చేసే ఇక్కడి వారికి ఒక్కొక్కరికి ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు జీతం వస్తుంది వారిని టార్గెట్ చేసిన కొందరు వారితో పెట్టుబడులు పెట్టించారు, పెద్ద పెద్ద పేరు ఉన్న వ్యక్తులే అందులో పెట్టుబడులు పెట్టేసరికి వారిని చూసి మరింతమంది క్విప్టో మాయలో పడిపోయారు, పెళ్లిళ్ల సీజన్ తో వస్త్రాల దుకాణాలు మాత్రమే జనాలతో నిండి ఉన్నాయి మిగతా ఏ వ్యాపారం కూడా సరిగా సాగడం లేదని వ్యాపారస్తులు వాపోతున్నారు, మార్కెట్లో డబ్బులు ఉంటేనే అన్ని రంగాల్లో ఉన్న చిరు వ్యాపారస్తులు ఉద్యోగులు దినసరి కూలీల డబ్బులు వస్తాయి.పూర్తిగా మార్కెట్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు...

**- లక్ష పెట్టు...లక్షల్లో సంపాదించు...**

క్రిప్టో కరెన్సీ లోని యూ బిట్ కాయిన్ ఇప్పుడు ట్రెండింగ్ లో ఉంది,అమెరికా లోని గొప్ప గొప్ప సంపన్నులు బుట్ కాయిన్ లతో వ్యాపారం చేస్తారని,మార్కెట్ రేట్లను బట్టీ కాయిన్ రేట్ పెరుగుతుందని యూ బిట్ కాయిన్ విక్రయించెవాళ్లు చెపుతున్న విషయం,ఒక వ్యక్తికి యూ బిట్ కాయిన్ మాస్టర్ డ్యాష్ బోర్డునుండి లక్ష పాయింట్స్(కాయిన్) పంపిస్తే ఆ వ్యక్తి కి పన్నెండు నెలలపాటు ప్రతినెల 13000 వస్తాయని చెపుతారు,అందులో జాయిన్ అయ్యాకా ఆ వ్యక్తి నెలలోపు ఇంకొకరిని జాయిన్ చేసుకొని ఆ లక్ష రూపాలు లిక్విడ్ తీసుకోవచ్చని చెపుతారు.ఏం పని చెయ్యకపోయినా నెల నెల 13000 సంపాదించుకోవచ్చు అనే మాయలో చాలా మంది ఐదు లక్షల నుండి పదిలక్షల వరకు అందులో పెట్టుబడులు పెడుతున్నారు.

**- బ్యాంకాక్, థాయిలాండ్ ట్రిప్ లతో ఎర**

మొదటగా పెట్టిన వాళ్లకు పెద్దమొత్తంలో డబ్బులు వచ్చినట్టు డ్యాష్ బోర్డులో కనిపించటంతోపాటు కొత్తగా వచ్చేవారికోసం భారీ ఆఫర్ ఇస్తున్నారు,అనుకున్న స్తాయిలో తమ ప్రతిభ చూపిస్తే ఫారీన్ ట్రిప్ మొత్తం వాళ్లే చూసుకుంటున్నట్టు" ఎరా" వేస్తున్నారు. ఫ్లైట్ టికెట్ బుకింగ్ నుండి విలాసవంతమైన హెూటలో విడిది ,వారం పాటు ట్రిప్ లతో జనాలను ఆకర్శిస్తున్నారు.దీనిని నమ్మిన జనాలు విహారయాత్రలు ఏంటొ కానీ అసలుకే మోసం వచ్చిందని నష్టపోయాకా చెపుతున్నారు..

**- అంతా కనిపించె అంకెలే...చేతులు మారుతున్న లిక్విడ్**

క్రిప్టో కరెన్సీ అనే ఆప్ మన దేశంలో కాకుండా అమెరికా లాంటి దేశాల్లో ఎంతో ప్రాచుర్యం పొందాయి,ప్రపంచ కుబేరుడు ఎలాన్ మాస్క్ లాంటివాళ్లు బిట్ కాయిన్ వాడుతారు,ఆ ప్రాచుర్యం ఆసరాగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు క్రిప్టో పేరుతో టెలిగ్రామ్ ,వాట్సప్ లో గ్రూపులు క్రియోట్ చేసి అందులో వేల,లక్షలమంది ఉన్నట్టు చూపిస్తారు,ఆ గ్రూపులోకి ఆహ్వానించి నమ్మబలుకుతారు,వారి ట్రాప్ లో చిక్కిన వాళ్ల వాళ్ల ఫోన్ పే ,గూగుల్ పే ద్వారా పెట్టుబడులు పెడుతున్నారు,వాళ్లకు యూ బిట్ కాయిన్ పేరుతో ఉన్న ఆప్ లను ఇన్స్టాల్ చేసుకొమ్మని చెప్పి ఆ డబ్బులను డ్యాస్ బోర్డులో చూపిస్తారు, తమకు డబ్బులు వస్తున్నాయని నమ్మిన సదురు వ్యక్తులు తమ పరిచయస్తులు, భందువుల వద్ద లిక్విడ్ క్యాష్ తీసుకొని అతని డ్యాష్ బోర్డు నుండి వాళ్లకు కాయిన్స్ పంపిస్తారు.ఇలా అదేదో సినిమాలో చెప్పినట్లు నువ్వు ముగ్గురికి చెప్పు ఆ ముగ్గురు మరో ముగ్గురికి చెపుతారు అన్నట్లు ఈ చైన్ సిస్టం పెరుగుతూనే ఉంటుంది,మొదతగా డబ్బులు తీసుకున్న వ్యక్తికి ఆ చైన్ ఎలా పెరుగుతుందో అలా కమీషన్ వస్తుందని చెపుతారు,ఇక్కడ గమణించాల్సిన విషయం ఏంటంటే ఎక్కడ బ్యాంకు ట్రాన్సాక్షన్, ఎక్కడ డబ్బుల చెల్లింపులు జరగవు ఒకరిపై ఒకరికి నమ్మకంతో బిట్ కాయిన్ ఫేక్ ఆప్ లో చూపిస్తున్నది మాత్రమే పంపటానికి వీలుంటుంది. డాష్ బోలో ఉన్న డబ్బులను విత్ డ్రా చేసుకోరాదు ఫోన్ పే ఇతర ఆకుల ద్వారా పంపరాదు కేవలం క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెట్టే వారికి మాత్రమే వాటిని పంపించి లిక్విడ్ డబ్బులను తీసుకోవచ్చు ఇలా ఎవరైతే క్రిప్టో కరెన్సీ లో జాయిన్ చేసుకుంటున్నారు వారిదే పూర్తి బాధ్యత...

**- బాండ్ పేపర్లు రాసిచ్చి మరీ జాయినింగ్**

కొందరు యు బిట్ కాయిన్ పేరుతో వచ్చే వాటిలో జాయిన్ కావడానికి ఇష్టపడకపోవడంతో తమదే బాధ్యత అంటూ కొందరు బాండ్ పేపర్లు రాసిచ్చి మరి పెట్టుబడులు పెట్టిస్తున్నారు, తీరా దానికి సంబంధించిన ఆపు ఓపెన్ కాకపోవడంతో లబోదిబోమంటున్న బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం లేదా బాండ్ పేపర్ తో వ్యక్తుల వద్దకు వెళ్తే తాము కూడా మోసపోయామని తాము ఎక్కడ ఉంది డబ్బులు తీసుకువచ్చి ఇవ్వాలని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈక్విటో మాయలో బడా బడా నాయకులు వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టి మోసపోయినప్పటికీ తెలిస్తే పరువు పోతుందని బయటకు చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్నారు.. ఇప్పటికైనా పోలి శాఖ వారు ఇలాంటి ఫేక్ ఆప్ లతో సృష్టిస్తున్న హంగామాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

# బహుజన జెండా పట్టిన ప్రసన్న హరికృష్ణ

**- బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ - చివరి నిమిషంలో బీఎస్పీ పార్టీలో చేరిన ప్రసన్న హరికృష్ణ**

**- బిసి,బహుజనుల సంక్షేమమే ధ్యేయమంటున్న హరికృష్ణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ నామినేషన్ల చివరి రోజున బీఎస్పీ పార్టీ మద్దతుతో నామినేషన్ దాఖలు చేశారు. బీఎస్పీ జెండా కప్పుకుని బహుజనుల వాడినని,వారి సంక్షేమమే ధ్యేయమని తెలిపారు. గత కొంతకాలంగా వివిధ పార్టీలో చేరుతారని ఊహాగానాలు వెలుబడిన.. చివరికి బీసీ బహుజనుల పార్టీ అయినా బీఎస్పీలో చేరడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిసిబిడ్డగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.బహుజన వాదమే తన మాటగా... పట్టభద్రుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ప్రసన్న హరికృష్ణ తెలియజేశారు. ఏది ఏమైనా చివరి క్షణంలో బీఎస్పీ పార్టీ కండువా కప్పుకోవడంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. స్వతంత్ర అభ్యర్థి కంటే పార్టీ అభ్యర్థిగా మేలు జరుగుతుందని అందులో బీఎస్పీ నుండి పోటీ చేయడంతి పట్టభద్రుల నుండి మద్దతు లభిస్తుందని తెలిపారు.




# విద్యార్థులకు పాఠాలు చెప్పిన సిరిసిల్ల జిల్లా కలెక్టర్

**సూర్య గంభీరావుపేట**



రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా?" అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆరా తీశారు. గంభీరా వుపేట మండలం నర్మాలలోని తెలం గాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలించారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థినులు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకా ఏ ఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపు నిచ్చారు. ప్రతి సబ్జెక్టులో వచ్చే సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన,ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే మార్గదర్శకం

*(మొదటి పేజీ తరువాయి)*

తీసుకోండి అని అన్నారు.నిర్ణయం నుంచి నివేదిక దాకా నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ బిసిలకు న్యాయం చేసేలా కృషి చేస్తుంది .మేదావులు, అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తాం.ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.బిసిలలో ముస్లీం మైనారిటీ అనేది ఇప్పుడు కొత్తతి కాదు అని అన్నారు.అర్బన్ నక్సల్స్ పేరుతో ఒక సెక్షన్ క్రిందకు నెట్టవద్దు. ఎర్ర చొక్కా వెసుకున్న వాళ్ళంతా నక్సల్స్ అనడం సరైన పద్ధతి కాదు.ప్రగతిశీల భావాలు కలిగిన తాను నిన్న నామినేషన్ సందర్భంగా ఎర్ర చొక్కా వేసుకున్నా.అంతమాత్రాన నేను నక్సలైట్ ను అవుతానా అని మంత్రి ప్రశ్నించారు.సమావేశంలో మల్లికార్జున రాజేందర్,ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల సమావేశం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో మంగళవారం బిజెపి కార్యకర్తల సమావేశం జరిగినట్లు పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల కో ఆర్డినేటర్ రావుల వేణు, అంకతి వాసు, నల్ల సుమన్, బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ వెంకట్ రెడ్డి, మాసాడి ముత్యం రావు, నాయకులు కొలిపాక శ్రీనివాస్, గూడూరు సత్యనారాయణ రెడ్డి, యాంసని శశిధర్, సబ్బని రమేష్, తూముల శ్రీనివాస్, నరాల రాజశేఖర్, పోతుల సంజీవ్, నాంపల్లి సుమన్, బొరగాల సారయ్య, పుల్లూరి శ్రీకాంత్, గుర్రం సంతోష్, కొలిపాక వెంకటేష్, భాస్కర్ యాదవ్, ములుగురి నగేష్, కుసుమ సమ్మయ్య, కుర్ర సంపత్, సంతోష్ కుమార్, తాళ్లపల్లి హరీష్, చతర్ సింగ్, కార్తీక్, శివకృష్ణ, సదయ్య, కొండల్ రెడ్డి, దేవేంద్ర, సబ్బని మాధవి, అపర్ణ, రాజు, స్వర్ణలత, మహేష్, వెంకటేశ్వర్లు, హృతిక్, కొండల్ రెడ్డి, కెక్కర్ల రేణుక, బాబర్ పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కేంద్రంలో, చల్లూరు గ్రామంలోని ఓ ప్రైవేట్ స్కూల్స్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపు కోసం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో అంజిరెడ్డి సతీమణి సంగారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరితో పాటు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప లు ఎలక్షన్స్ ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని గ్రాడ్యుయేట్ లైన ఆడపడుచులను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, మాజీ మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, కిసాన్ మోర్చా కార్యదర్శి సమ్మిరెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ వినోద్, సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ముత్యాల రవీందర్, శ్రీనివాస్, లింగారెడ్డి, గణపతి, భాస్కర్, గోవింద రెడ్డి, సమ్మయ్య, మాధవి, వీణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% చట్టబద్ధత కల్పించాల్సిందే

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**

**సూర్య, సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కులగణనలో బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరిట బీసీల శాతాన్ని తగ్గించి మధ్యతరగతి వర్గాలకు అన్యాయం చేసిందన్నారు.గత ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధానిలో బీసీ కులాలకు



ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి స్థలాలతో పాటు నిధులు కేటాయించడం జరిగిందని ఇప్పుడు మధ్యలోనే ఆపేసారని అన్నారు.బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారే తప్ప నిధులు కేటాయించలేదన్నారు.రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్‌ను,ఎస్సీ వర్గీకరణ జరపాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీపై పోరాటం తప్పదన్నారు.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిందని ఈ భారత దేశంలో కాంగ్రెస్ అంతరించే పార్టీ అని అన్నారు.బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ఆర్థిక మూలాలను దెబ్బతీయడంలో కాంగ్రెస్ నాయకులు ముందున్నారని ప్రజా సమస్యల్ని పట్టించుకోవడం లేదన్నారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులకు సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు.కులగణనపై పునర్ సమీక్షించి బీసీలకు న్యాయం చేయాలని లేకపోతే ప్రజలే కాంగ్రెస్ పార్టీని బొంద పెడతారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గజబింకార్ రాజన్న,కోడి అంతయ్య,దిడ్డి రాజు, పడిగల రాజు,బండ నరసయ్య యాదవ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీఎల్పీఓ

**సూర్య, రుద్రంగి**

గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిలో గ్రామ పంచాయతీ అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు ఇంటికి పర్మిషన్లు జారీ చేయడంతో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని గ్రామానికి చెందిన పిట్టల నరేష్ అనే యువకుడు హైకోర్టులో పిల్ దాఖలు చేయగా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని డీఎల్పీఓ





నరేష్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 4282, 428/3, 428/4 మూడు సర్వే నెంబర్ల లోని ఎకరం ముప్పై రెండు(1-32) గుంటలు గల ప్రభుత్వ భూమిలో కొంత భూమి కబ్జాకు గురైందని పిట్టల నరేష్ ఆరోపించడంతో విచారణ చేయడం జరుగుతుందన్నారు. అట్టి భూమి లోని పర్మిషన్ కోసం ఇచ్చిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ సర్వే నెంబర్లు వేరుగా ఉన్నాయని, హద్దులు కూడా పక్కాగ లేవన్నారు. రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే నిర్వహించి పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా పక్కాగా సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలను అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఇక్కడ ఎంపీఓ సుధాకర్, కార్యదర్శి రాందాస్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, కంటె రెడ్డి, మాడిశెట్టి ఆనందం,చెప్యాల గణేష్, సంద్యాడపు వెంకటేష్, ఉప్పులూటి గణేష్, కొడగంటి శ్యామ్, సాదుల్ల, బోయిని చంద్రయ్య, బోయిని రాజు, ఉదయ్, నరేష్, గంగాధర్, గంగరెడ్డి, పెద్దులుతో పాటు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ కల్గి చదవాలి

**- మండల విద్యాధికారి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్**

**- ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు 'షూస్' పంపిణీ**

**సూర్య, ఇల్లంతకుంట**



విద్యార్థులు క్రమశిక్షణ కల్గి,సమయాన్ని వృధా చేసుకోకుండా చదువుకోవాలని రానున్న పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, పాఠశాల, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారంఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 6వ తరగతి నుండి 9 వ తరగతి చదువుతున్న 168 మంది విద్యార్థిని, విద్యార్థులకు రేపాక, గాలిపల్లి, ఇల్లంతకుంట గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు సింగిరెడ్డి వీరారెడ్డి, గాలిపల్లి పాఠశాల లో వీరారెడ్డి,సాంబశివుడు, ఆర్. రామానారెడ్డి లు, ఇల్లంతకుంట పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కూనబోయిన వినోద ల సహకారంతో దాదాపు 50 వేల విలువైన షూస్ పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది.అనంతరం ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి,బాగా చదవాలని తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉండేలా విద్యార్థులు వుండాలని,విద్యార్థులు షూష్ తప్పకవుండా ధరించి రావాలని సూచించారు. షూష్కు సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రేమలత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర, ఆర్ రమణారెడ్డి,ఎస్.మధుసూదన్ రావు,ఎం. మంజుల, బి. ప్రదీప్ రెడ్డి,పి. అనిల్ కుమార్,పి. సునీత, సి.హెచ్.పుష్పలత, ఏ.కవిత,సి.హెచ్.సంపత్ రావు, ఎన్. సత్తయ్య, ఎస్.సుజాత దేవి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శిథిల అవస్థలో ప్రభుత్వ ప్రయోగశాల

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగశాలకు అనుకూల మైన గదులను కేటాయించాలని కోరుతూ డిఐఒకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రయోగశాల గదులు ఎప్పుడు కులుతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని, విద్యార్థులు ప్రయోగశాలకు భయంతో వెళ్తున్నారని వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనువైన గదులను కేటాయించాలని కోరారు.నెల రోజుల్లో అకాడమిక్ పరీక్షలు జరుగుతున్నందున ఇంటర్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ గౌడ్,సామల శ్రీకాంత్,మట్టి తిరుపతి, సంపత్, లక్ష్మణ్, నితిన్, రవి,హరీష్, సంతోష్,అజయ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలో జిల్లాను ముందు భాగంలో ఉంచాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత**

**సూర్య, తంగళపల్లి**



తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో వైద్యాధికారులతో, వైద్య సిబ్బందితో కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు.మాతా శిశు ఆరోగ్య సేవలు, ఎన్సీడీ, టీబీ, లెప్రసీ, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించి ఆరోగ్య సేవలో జిల్లాను ముందు భాగంలో ఉంచాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి కలెక్టర్ చేయూత

**- జూకి కుట్టు మిషన్ అందజేత**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



బాధిత కుటుంబానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేయూత అందించి ఆదుకున్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన గాజుల శ్రీనివాస్ దివ్యాంగుడు అనారోగ్య కారణాలతో మరణించగా, తన కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్ ను శ్రీనివాస్ భార్య గాజుల అఖిల వేడుకున్నారు.దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆమెకు జూకి కుట్టు మిషన్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం అందజేసి, ప్రభుత్వం కుట్టించే యూనిఫాం ఇతర వాటిల్లో ఉపాధి కల్పించాలని డి.ఆర్.డి.ఓ ను ఆదేశించారు.తనకు జూకి మిషన్ అందజేసి, ఉపాధి కల్పించాలని ఆదేశించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు గాజుల అఖిల కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న ఆలయ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ జీ అన్వేష్ పరిశీలన

**సూర్య, వేములవాడ**





రానున్న మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలను, పరిసర ప్రాంతాలను వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్,ఆలయ డిఈ మైపాల్ రెడ్డి ఏఈ రామకృష్ణ, ఏఈఓ అశోక్‌లతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.వారి వెంట సానిటేషన్ పర్యవేక్షకులు, వరి నరసయ్య, ఎంక్వైరీ ఆఫీస్ పరివేక్షకులు శ్రీకాంతచారి, ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## అనుమతి లేని కట్టడం కూల్చివేత

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తు భవనంపై భాగాన్ని మంగళవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సదరు భవన యాజమాని జి ప్లస్ 2 భవన నిర్మాణానికి మున్సిపల్ నుండి అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా అదనపు 3వ అంతస్తు నిర్మించినట్లు తెలిపారు. దీనికి తోడు ఈ భవన నిర్మాణానికి సంబంధించి యాజమాని కుటుంబ సభ్యుల మధ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలతో భవనంపై అంతస్తును తొలగించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా కూల్చివేతల సమయంలో యాజమానులు ఏమైనా అడ్డంకులు సృష్టిస్తారనే కారణంతో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సాయంతో మున్సిపల్ అధికారులు భవనంలోని అక్రమ నిర్మాణాన్ని తొలగించారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**సూర్య, తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు వైద్యాధికారి డాక్టర్ ఆఫీజా ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయుల చేత కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం డిపిఎమ్ఓ ఇ.దేవుసింగ్ మాట్లాడుతూ కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందని,అశ్రద్ధ చేస్తే అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది కావున చర్మంపై రాగి రంగు మచ్చలు స్పర్శ జ్ఞానం లేని ఎరుపు మచ్చలు ఉంటే ప్రాథమిక దశలోనే హాస్పిటల్‌లో చూపించుకోవాలని, దీనికి చికిత్స ప్రతి ప్రభుత్వ హాస్పిటల్‌లో పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు.తంగళ్ళపల్లి పిహెచ్సీ పరిధిలో ఉన్న గ్రామాలలోని లెప్రసీ సస్పెక్టెడ్ కేసులను స్క్రీనింగ్ చేసి మందులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ అధికారి డాక్టర్ దీప్తి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రహన ఇఫత్,హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 12 ఫిబ్రవరి 2025



# జగిత్యాలను అభివృద్ధికి కేరాఫ్ గా మార్చింది నేనే

## - బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం విస్మయం కలిగిస్తోంది
## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

జగిత్యాలను అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చింది నేనే అని, బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం విస్మయం కలిగిస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాలను అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్‌గా మార్చాను. జగిత్యాల జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పాటు చేయాల్సి ఉంది కాబట్టి ఏర్పాటు చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద 4000 ఇళ్ళు మంజూరు చేయించిన. బీ ఆర్ ఎస్ పాలనలో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్క ఎకరం కూడా భూమి సేకరించలేదు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు



నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించిన అన్నారు. రొల్ల వాగు నిర్మాణ వ్యయం రు.60 కోట్ల నుండి 130 కోట్లకు పెరిగింది. రొల్లేవాగు మరో కాళేశ్వరంగా మారింది అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విధాన పరమైన అభివృద్ధి మినహా చేసింది ఏమీ లేదు అన్నారు. జగిత్యాల లో ప్రత్యేకంగా జేఎన్టియు కాలేజీ, వ్యవసాయ కళశాల, న్యాక్ శిక్షణ కేంద్రం రీజినల్ ట్రెయింటింగ్ సెంటర్‌ను జగిత్యాల లో ఏర్పాటు చేసిన అని గర్వంగా చెబుతున్న అన్నారు. మామిడి మార్కెట్ ఏర్పాటు చేసేందుకు 25ఎకరాలు కేటాయింపు చేశాను. జగిత్యాలలో చిరు వ్యాపారులకు లబ్ది చేకూర్చేలా తాయి బజార్ చిట్టి తొలగించినం అన్నారు. రుణమాఫీ అంశం బీజేపీ ఎజెండాలో లేదు. బీ ఆర్ ఎస్ పార్టీ రుణ మాఫీ విడతల వారీగా చేయడంతో అది వడ్డీ పథకంగా మారింది. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రెండు లక్షల మాఫీ చేసేందుకు 21 వేల కోట్లు ఖర్చు చేసింది. రుణ మాఫీ ఇంకా చేయాల్సి ఉంది వాస్తవమే, మిగిలిన రైతులకు కూడా మాఫీ చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ఉంది అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, దుర్గయ్య, గాజుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణతో విద్యార్థులలో మానసిక, శారీరక దారుఢ్యం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



కరాటే శిక్షణతో విద్యార్థులలో మానసిక, శారీరక దారుఢ్యం కలిగి ఏకాగ్రత పెంచుతుందని, చదువుల్లో రాణించే అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణ ఓల్డ్ హై స్కూల్, ఫోర్ట్ హైస్కూల్, న్యూ హైస్కూల్ విద్యార్థులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్టేట్ లెవెల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పాల్గొని 10 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, ఇద్దరు సిల్వర్ మెడల్ సాధించగా విద్యార్థులను అభినందించారు. హైదరాబాదులో నిర్వహించిన నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ తెలంగాణ మైనార్టీ జూనియర్ కాలేజ్ విద్యార్థి గోల్డ్ మెడల్, ఇద్దరు మదర్సా విద్యార్థులు సిల్వర్ మెడల్లను సాధించగా విద్యార్థులను అభినందించి, జోయా అనం బెస్ట్ రైసింగ్ స్టార్, కరాటే ఇన్స్టక్టర్ జవేరియా బేగం బెస్ట్ మాస్టర్ ఇన్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు సాధించగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వారిని అభినందించారు. నేటి సమాజంలో మహిళలు,బాలికల పై దాడులు జరుగుతున్నాయని కరాటే శిక్షణ తో స్వీయ రక్షణ చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. చిన్ననాటి నుండే చదువుతో పాటు ఇతర రంగాల్లో నైపుణ్యం కలిగి ఉండడం వల్ల భవిష్యత్తు లో మంచి స్థానాలకు వెళ్ళే అవకాశం ఉందని,ప్రోత్సహిస్తున్న గురువులు,తల్లి దండ్రులు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్,ఆరుముల్ల పవన్, భరత్,మైమునా తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయ కొనసాగింపుపై కేంద్రమంత్రికి వినతి

## - సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**సూర్య ధర్మపురి**

కేంద్ర ప్రభుత్వం జవహర్ నవోదయ విద్యాలయన్ని ధర్మపురి మండలం నేరెళ్లలో మంజూరు చేయగా దాన్ని తరలించకుండ నెరెళ్లలోనే యధావిధిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కొనసాగించాలని కోరుతూ మంగళవారం ఢిల్లీలోని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపి వంశి క్రిష్ణ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనలో భాగంగా నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం అన్ని విధివిధానాలను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలోని అధికారులకు అనేక



అభ్యర్ధనలు సమర్పించి, మార్గదర్శకాల ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని నేరేళ్ల వద్ద 30 ఎకరాల ప్రభుత్వ భూమిని, రోడ్డు కనెక్టివిటీని గుర్తించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ధర్మపురి మండలం నేరెళ్లతో పాటు రాష్ట్రంలో 18 జవహర్ నవోదయ విద్యాలయల ఏర్పాటుకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపడం జరిగిందని, ఎన్ వివిఎస్ నోటిఫికేషన్ తేదీ 10 జనవరి 2025 ప్రకారం, ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఏ) నేరెళ్లతో సహా తెలంగాణలోని 7 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయడానికి ఆమోదించినట్లుగా తెలిపారు. 2025 విద్యా సంవత్సరంలో పాఠశాల కార్యకలాపాలు ప్రారంభించాలనే లక్ష్యంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురి నియోజకవర్గంలోని నేరెళ్లలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేసేలా సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించవలసిందిగా కేంద్ర మంత్రిని కలిసి వారిని కోరడం జరిగిందని తెలిపారు. దానిపైన ఆయన సానుకూలంగా స్పందించి సదరు విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారని అన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీ భక్త మార్కండేయ బ్రహ్మోత్సవాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో అంగరంగవైభవంగా 49వ బ్రహ్మోత్సవాలు వేద మంత్రోచ్చారణల మధ్య కొనసాగుతున్నాయి. మంగళవారం స్థాపిత దేవతల పూజ, వేద మాత గాయత్రి మాతకు పంచామృత అభిషేకం, స్థాపిత దేవత హవనం, సామూహిక లలిత సహస్రనామ పారాయణం, డోలోత్సవం, వేద సదస్సు, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ వేడుకలను వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, తిగుళ్ల విష్ణు శర్మ, భరత్, ఆంజనేయులు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన కేరళ హైస్కూల్ విద్యార్థి

**సూర్య-కోరుట్ల**



వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్‌లో కోరుట్ల పట్టణంలోని కేరళ హై స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అబ్దుల్ ముజిబ్ స్ప్రారింగ్, కటావిభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి మంగళవారం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం ఏ భారీ, ప్రిన్సిపల్ సెలిన్ భారీ పాల్గొన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన ముజీబ్ను పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు అభినందించారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాటు పోటీతత్వం అలవర్చు కోవాలి

**- ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్**

**సూర్య రాయికల్**





రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 వ వార్షికోత్సవ వేడుకలు" ప్రగతి విజయయానం" అనే పేరుతో ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు విద్యారంగ చరిత్రలో ఎందరో విద్యార్థులను గొప్పవారిగా తీర్చి దిద్దిన ఘనత ప్రగతికే దక్కిందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,చదువుపై మక్కువను ఏర్పర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత తరుణంలో అన్ని రంగాల్లో పోటీతత్వం నడుస్తుందని, ధ్యానిక అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఊరు పల్లెటూరు జానపద పాటలు,దేవుళ్ల పాట ఆహుతులను మైమరిపింపజేశాయి. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువతో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందము, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా పోలింగ్ జాబితా విడుదల

**సూర్య కోరుట్ల రూరల్**



ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు 2025కు సంబంధించి ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్ కోరుట్ల కార్యాలయ నోటీస్ బోర్డుపై ఉంచడం జరిగింది. మొత్తం 53 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం ఓటర్ల సంఖ్య 31,391 ఇందులో పురుషులు 14,810, స్త్రీలు 16,581. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని అలాగే 13.2.25 నాడు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేశామని ఎంపీడీవో వొదెల రామకృష్ణ, తెలిపారు.

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి

**సూర్య జగిత్యాల**



పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి భారత్ సురక్ష సమితి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాదం, సింగం గంగాధర్, నారెందులా శ్రీనివాస్, వేముల పోచమల్లూ, చిట్ల గంగాధర్, భోగ దేవన్న, తునికి అంజన్న, బందారి మల్లికార్జున్, రాపర్తి రవి, గదసూ భూమన్న, బొండుకురి శ్రీనివాస్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 12 ఫిబ్రవరి 2025




# తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

## - సింగరేణి భవన్‌లో నిర్వహించిన సీనియర్ అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా




రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్‌లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్‌లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మండలంలో 65 పోలింగ్ కేంద్రాలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రాదేశిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో రామ్మోహన్ చారి కార్యాలయ అధికారులు, కార్యదర్శులతో కలిసి జాబితాను విడుదల చేశారు.



మండలంలో గతంలో 64 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం పెరిగిన ఒక్క పోలింగ్ కేంద్రంతో మొత్తం మండలంలో 65 పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామ్మోహన్ చారి తెలిపారు. మండలంలో మొత్తం ఓటర్లు 34,738 ఉన్నారని, అందులో పురుషులు 17,189 మంది, మహిళలు 17,548 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఓటర్ జాబితాను గ్రామపంచాయతీలో విడుదల చేశామన్నారు. ఓటర్ జాబితాలో తప్పులు ,సవరణలు, ఉంటే ఓటర్లు సరిచేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ కిరణ్, సూపరింటెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, మండల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## రామగిరి తహశీల్దార్‌కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ పి.సుమన్‌ను బీఆర్ఎస్ మండల శ్రేణులు శాలువాతో సత్కరించారు. మండలంలో గల



స్థితిగతులపై తహశీల్దార్‌కు వివరించి సామాన్యులకు ఇబ్బందులు తావులేకుండా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు తహశీల్దార్‌ను కోరారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటానని, పారదర్శకంగా పనులు చేపడతామని విపక్షకు తావుండదని ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, గద్దల శంకర్, మాజీ సర్పంచ్‌లు బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, పాశం ఓదెలు,మైదం కుమార్,మాజీ ఎంపీటీసీ రొడ్డ శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ దామెర శ్రీనివాస్,నాయకులు కొండవేన ప్రభాకర్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి స్కాలర్ షిప్‌కు

# ఎంపికైన ఆదర్శ విద్యార్థులకు అలయన్స్ క్లబ్ ఘన సన్మానం

**సూర్య, ధర్మారం**

ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ జాతీయ స్కాలర్షిప్‌కు ఎంపికైన ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులను అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ప్రార్థన సమయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, భగవద్గీతలను బహుకరించి, స్వీట్లు పంచారు.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఐ.మధు ప్రియ, ఎం.శక్తిస్వరూప్, ఎ.సహస్ర, పి.జయసింహ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో



రాష్ట్రస్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ లకు ఎంపికైన సందర్భంగా స్థానిక అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం వారు విద్యార్థులను ఘనంగా సన్మానించగా, సనాతన ధర్మ ప్రచారకర్త ఇప్పలపల్లి సురేందర్ భగవద్గీతలను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో క్లబ్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. జాతీయస్థాయి స్కాలర్షిప్లను సాధించిన విద్యార్థులను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించడానికి, విద్యార్థుల అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా 258 రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, విశిష్ట అతిథులు సనాతన ధర్మ ప్రచారకర్త ఇప్పలపల్లి సురేందర్, అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మహేందర్, కోశాధికారి తోడేటి మురళి గౌడ్, ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో గొర్రెల కాపరి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని రొంపకుంట గ్రామానికి చెందిన కొయ్యడ రాజయ్య (53) అనే గొర్రెల కాపరి సోమవారం రాత్రి పాము కాటుకు గురై మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రామ



గుండం మండలం లక్ష్మీపురం శివారులో గొర్రెను మేపడం కోసం మంద ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో మంద ఏర్పాటు చేసుకున్న ప్రదేశం పక్కన నేలపై సదరు గొర్రెల కాపరి నిద్రించాడు. ఈ క్రమంలో విష పురుగు పాము కాటు వేయడంతో సదరు వ్యక్తి అదే నిద్ర మత్తులో ప్రాణాలు వదిలాడు. సదరు బాధిత కుటుంబ సభ్యులు ఎన్. టీ. పీ. సీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మృతుని భౌతిక కాయానికి గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడికి భార్య స్వరూప, కుమారులు రమేష్, సంజీవ్‌లు ఉన్నారు.బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎన్. టీ. పీ. సీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కమనీయం... రమణీయం...
## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్‌లోని హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం కమనీయంగా కడు రమణీయంగా కన్నుల పండుగ నిర్వహించారు. వేద పండితులు ప్రవీణ్ శర్మ, వల్లూరి సతీష్ శర్మ



వేదమంత్రాలతో స్వామి వారల కళ్యాణ మహోత్సవం జరిపించారు. విశ్రాంత తాహసీల్దార్ కె భగవంతు రావు, అభిషేక్ దంపతులు స్వామి వారాలకు పట్టు వస్త్రాలను అందించారు. హైకోర్టు న్యాయవాది ఏర బాటి అశోక్ రావు, పెద్దపల్లి పట్టణానికి చెందిన జానకిరామ్ భాస్కర్ రావు దంపతులు, ఇమ్మడి శ్రీనివాస్ దంపతులు కళ్యాణ మహోత్సవంలో వధూవరుల పక్షాన కళ్యాణంలో పాల్గొన్నారు. స్వామివార్లకు భక్తులు ఒడిబియ్యం, సారె, చీర సమర్పించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. అర్చక పురోహితులు సాయి ప్రసన్న, కృష్ణశర్మ ,దత్తాత్రేయ శర్మ, రఘు శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎర్రబాటి రాజేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రఘుపతిరావు, పులి కిషన్ రెడ్డి, నార్ల రాజన్న, మెట్టు శ్రీశైలం, బూర్ల రవి వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## మహిళా సాధికారిత కేంద్రం
## ఆధ్వర్యంలో బాలింతలకు అవగాహన సదస్సు

**సూర్య, ధర్మారం**

ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డి పల్లిలో రెండు అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం నాడు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకో వాల్సిన జాగ్రతలు, ఆడపిల్లల సంరక్షణ, ఉన్నత విద్య, మహిళల హక్కులు, అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు, అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు సఖి సేవలు, పి సి & పి ఎ డి టీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సేవలు, పని ప్రదేశాల్లో మహిళలపైన జరుగు తున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బ్లాండి న, టీచర్లు బుచ్చమ్మ, కవిత, ఆశ వర్కర్ ఆర్. లలిత, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో
## బీఆర్ఎస్ బెంచీలను తొలగించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని తహసీల్ కార్యాలయంలో ఉన్నటువంటి బీఆర్ఎస్‌కు సంబంధించిన బెంచీ లను ఎన్నికల కోడ్ ఉన్న దృష్ట్య తక్షణమే తొలగించాలని తహసీల్దార్ పి.సుమన్‌కి నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య వినతి పత్రం అందచేశారు.



# పిల్లలు మానసికంగా, ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తులో రాణిస్తారు

**సూర్య, రాయికల్**




మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో బేటి బచావో్ బేటి పడావో్ అనే కార్యక్రమాన్ని 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయికల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పిల్లలకు మానసిక ఆరోగ్యము,ప్రేరణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉంటూ భారత దేశ ప్రగతికి రథ చక్రాలుగా మారాలని, వారి అభివృద్ధి తో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తులో రాణిస్తారని ఆమె అన్నారు. అదేవిధంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పిల్లలు అనేక రకాల ఆకర్షణలకి ముఖ్యంగా మొబైల్,ఫోన్,డ్రగ్స్,ప్రేమ అనే అంశాలకు ఆకర్షితులు కావద్దని అదే వారి బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించుకుంటున్నారని, వాటి నుంచి బయటపడి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని అన్నారు.ఎన్ని రకాల అవంతరాలు వచ్చినా, ఆకర్షణలు వచ్చినా, లోను కాకుండా మానసిక ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచిం చారు. అదేవిధంగా మహిళ సాధికారత అధికారి స్వప్న మాట్లాడుతూ నేటి సమాజంలో ఇప్పటికి వయసు నిండకుండా వివా హాలు చేస్తున్నారని బాల్య వివాహాల రూపంలో బాలికల యొక్క హక్కులకు భంగం కలుగుతుందని వారు 23 సంవత్సరాల వచ్చేంత వరకి లేదా ఒక వృత్తిలో పడేంత వరకి వివాహం చేసు కోరాదని సూచించారు. అలాగే తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ పిల్లలు ఒక లక్ష్యం ఏర్పా టు చేసుకొని,భవిష్యత్తులో ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా వారు ముందుకు వెళ్లాలని,అలాగే సఖి అందించే సేవలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి,సువర్ణ, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# చిలుకూరి ఆలయ అర్చకునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**సూర్య, జగిత్యాల అర్బన్**



చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకుడిపై భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీమదేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఆలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకు లు సిరిసిల్ల పార్థసారధిశర్మ పాల్గొని మాట్లాడుతూ భక్తునికి భగవంతునికి మధ్య అనుసంధాన కర్తగా ఉండే ఆలయ అర్చకుని పై భౌతిక దాడి నిర్వ హించడం శోచనీయమని అన్నారు. అర్చకో హరిస్సాక్షాత్ అని భక్తులు నమ్ముతారని అలాంటి అర్చకుని పై కఠినమైనటువంటి పదజాలాన్ని వాడుతూ రామరాజ్య స్థాపనకు మాతో కలిసి రావాలని వీర రాఘవరెడ్డి అనే వ్యక్తి తన గుంపుతో చిలుకూరు బాలాజీ అర్చకునిపై ఒత్తిడి తీసుకురావడం ఖండిస్తున్నామన్నారు. మును ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము ఇటువంటి వారిని గుర్తించి కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాల ని కోరారు. రామరాజ్యంలో రాముడు దుష్టసం హారం మాత్రమే చేసినట్లు పురాణాలు చెబుతున్నా యని అన్నారు. అలాంటి మర్యాద పురుషోత్తము డైన శ్రీరామచంద్రుని పేరిట రాజ్యస్థాపన చేస్తాము అని గుంపుగా అర్చకుని నివాసమునకు వచ్చి తమకు సహకరించాలని అర్చకునిపై ఒత్తిడి తీసుకురావడం క్షమించరాని నేరమని అన్నారు. ఇతరుల లాగా అర్చకుడు తన పైన దాడికి ప్రతి దాడి చేయడం జరగదని కానీ అర్చకుని మనసు బాధ చెందుతే దాని ప్రభావం సంబంధిత వ్యక్తులపై ఉంటుందని అన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు సంఘటనపై స్పందించి ఫోన్ ద్వారా ఆలయ అర్చకునితో మాట్లాడి మనోధైర్యం కలిగేలాగా హామీ ఇవ్వడముపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలి

## - మాజీ కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మర్రి వెంకటస్వామి,రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పార్టీలో చేరారు.వీరికి ఏఐఎస్ఎఫ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.మంగళవారం కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఏఐఎస్ఎఫ్ లో చేరారు.సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మర్రి వెంకట స్వామి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో విద్యారంగా నికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా,జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా వివక్ష చూపుతున్నారని అన్నారు.నూతన విద్యా విధానం, విశ్వవిద్యాల యాల ఫండ్,ఫెలోషిప్స్, ఉద్యోగ ఖాళీలు, యూనివర్సిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడం కోసమే యూజిసి 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నా యని అన్నారు,ఇది అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని,యూజీసీ 2025 ముసాయిదా మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవా లని వారు డిమాండ్ చేశారు.గత పది ఏళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా అనుసరిస్తూ విద్యార్థి జీవితాలతో ఆడుకుంటుంద ని అన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,నాయకులు కడారి రాములు,విద్యార్థి నాయకులు మంద అనిల్ కుమార్,కుర్ర రకేష్, పెండల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రేష్ఠ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, మంథని**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థిని లను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. ఈ పోటీలలో ఐదవ తర గతి చదువుతున్న విద్యార్థిని శ్రీజని తృతీయ బహుమతి, ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని హిమాన్సి ప్రథమ బహుమతి సాధించారు. వీరిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ క్రాంతి కుమార్, పేరెంట్స్ కమిటీ మెంబర్ రంజిత్ కుమార్, ఉమా మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో కొత్త ప్రాజెక్టులను ప్రారంభించి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించే విధంగా ప్రణాళి కలను అమలు చేయాలని నూతనంగా ఎంపికైన డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారా యణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు (పిపి)లను టిబిజికెఎస్ యూని యన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి కోరారు.సింగరేణి సంస్థలో నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి)లను హైదరాబాద్లోని సింగరేణి భవన్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకు లతో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్య, వైద్యం, సంక్షేమం విషయంలో మరింత శ్రద్ధ వహించాలని డైరెక్టర్లను ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీని వాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణ సంఘం నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ నాయిని బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పెండెం గంగారాం ను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల గంగారామ్ కాలు ఫ్యాక్చర్ అయి చికిత్స జరుగుతున్న విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి ఆయన ఇంటి కి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట జగిత్యాల నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, మాజీ కౌన్సిలర్ ముత్తినేని వెంకట్, రమేష్ తదితరులున్నారు.

# ప్రజా పాలన కాదు ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి అనేక అబద్ధాలు చెప్పి గద్దెనె క్కారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల పరంపర, మొన్నటి గ్రామ సభ ల వరకు అనేక దరఖాస్తులు ప్రజల నుండి తీసుకుని. 14 నెలలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా మళ్లీ రేషన్ కార్డు కోసం మీ సేవలో ధరకాస్తు చేసుకోవాలని ప్రభుత్వము చెప్పడం ముమ్మటికి తెలంగాణ ప్రజలను మోసం చేశారు అన్నారు. మహిళలకు 2500ఆటో కార్మికులు కు 1200 ఇంటర్ చదువుతున్న విద్యార్థులకి స్కూటీలు ఎప్పుడు ఇస్తారు చెప్పాలని అన్నారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికి అమలు చేయని పథకాల్ని అన్ని ఇస్తున్నాం అని చెప్పి మళ్లీ ఎన్నికల అయినాక ప్రజలని మోసం చేయడానికి.. ఇది ప్రభుత్వ చేస్తున్న దొంగ నాటకం.. ప్రజాలు ఈ మోసాన్ని గ్రహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించాలని అన్నారుఈ ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం, పిల్లి రాజశేఖర్, బూత్ కమిటీ అధ్యక్షులు పొనగంటి గౌతం, పోరండ్ల మహేష్, నీలం రవి, కటకం హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్టీయు కరపత్రాలు

# ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి

**సూర్య మల్యాల**



ఈనెల 23న గోదావరిఖనిలో ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు నాయకులు ప్రజలు తరలివచ్చి విజయ వంతం చేయాలని ఏ ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి అన్నారు మంగళవారం మండలంలోని లంబాడి పల్లి గ్రామంలో ఏ ఐ ఎఫ్ టీ యు కరపత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రైతు కూలీ జిల్లా అధ్యక్షులు కట్కూరి కరుణాకర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ నియోజకవర్గం వారిగా ముసాయిదా జాబితా

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నిక లకు సంబంధించిన, ఎంపీ టీసీ నియోజకవర్గం వారిగా ముసాయిదా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన జాబితా మండల పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డుపై ఉంచబడిందని,ఇట్టి జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్ల యితే తేదీ 13-02-25 లోగా తెలుపగలరని, ఫైనల్ పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆమోదంతో, తేదీ 15-02-25 కార్యాలయం నోటీసు బోర్డుపై ఉంచబడుతుందని ఎంపీడీవో కే. లక్ష్మీనారా యణ తెలిపారు.

# ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## - ఇరువురి రిమాండ్ - ఎస్సై కె. శ్రీకాంత్ గౌడ్

**సూర్య, ఇల్లంతకుంట**



అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసి ఇరువురిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై కె. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.మంగళవారం మండలంలోని పోత్తూరు గ్రామ శివారులో గల బిక్క వాగు నుండి ఇల్లంతకుంటకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను కందికట్కూరులో పట్టుకొన్నట్లు,కందికట్కూరు గ్రామానికి చెందిన రంగు రజినీకాంత్,మామిండ్ల పర్శరాములపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఐఐటి జేఈఈ మెయిన్ 2025 (ఫస్ట్ సెషన్) ఫలితాలలో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2025 (ఫస్ట్ సెషన్)ఐఐటి జేఈఈ మెయిన్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా నగరంలోని వావిలాల పల్లిలోని టైనీ టాట్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్.వి నరేందర్ రెడ్డి, తమ విద్యార్థులు జేఈఈ మెయిన్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ పరీక్షల్లో అనిరుద్ సాయి 99.90 పర్సంటైల్, వమిక 99.88 పర్సంటైల్,



ఈ.అంకిత్ సాయి 99.81పర్సంటైల్, సాయి సుముఖ 99.69పర్సంటైల్, విశాల్ 99.61 పర్సంటైల్, రిషికేష్ 99.53పర్సంటైల్, రామ సుమిత్ 99.51పర్సంటైల్, అబ్దుల్ హక్ 99.48 పర్సంటైల్,అబ్దుల్ జిషన్, 99.41పర్సంటైల్, శశి ప్రీతం 99.38పర్సంటైల్, ఈ కార్తీక్ రెడ్డి 99.09 పర్సంటైల్, 99 ఆపై పర్సంటైల్ సాధించిన విద్యార్థుల సంఖ్య 11, 98 ఆపై పర్సంటైల్ సాధించిన విద్యార్థుల సంఖ్య 53తో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ డాక్టర్.వి నరేందర్ రెడ్డి, కష్టపడి సాధించిన ఫలితాలు అందరికి ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించబడే ప్రత్యేక శిక్షణ, సీనియర్ అధ్యాపకుల మార్గదర్శకత్వం, అభ్యాసం ద్వారా మాత్రమే ఈ అద్భుత ఫలితాలు సాధించగలిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## - కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేశామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.వారి వివరాల ప్రకారం కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన మేడిపల్లి సత్యంకి గత సెప్టెంబర్ నెలలో 28వ తేదీన మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో అతనికి తెలియని నెంబర్ 044788 6696497 నుండి వాట్సాప్ ద్వారా ఫోన్ కాల్ వచ్చిందని, అందులో నిందితుడు కాల్‌లో మాట్లాడుతూ తనకు 20 లక్షల రూపాయలు చెల్లించాలని లేనియెడల తనను రాజకీయంగా అప్రతిష్టపాలు చేసి తన గౌరవానికి భంగం కలిగే చర్యలకు పాల్పడతానని, తన ఇద్దరు పిల్లలను అనాథలు అయ్యేలా చేస్తానని బెదిరింపులకు గురిచేసినట్లు బాధితుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 339/2024, భారతీయ న్యాయ సంహిత 308, 351(3), (4), Sec 3(1)(r)(s), 3(2) (va) of SCs & STs (POA) Amendment Act 2015 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి



దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు పై విచారణ జరిపిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి లభించిన ఆధారాల ద్వారా నిందితుడు రంగారెడ్డి జిల్లా బోడుప్పల్ లోని భవానీనగర్ కి చెందిన యాస అఖిలేష్ రెడ్డి (33) అని, ఇతడు ప్రస్తుతం లండన్‌లో ఉన్నాడని, అక్కడినుండి బెదిరింపులకు పాల్పడ్డాడని తేలిందని సదరు నిందితుడిపై బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ద్వారా లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశామని అప్పటి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపినారు.ఇదిలా ఉండగా నిందితుడు ఈ నెల 9వ తేదీ కర్ణాటకలోని బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నాడని, అది గమనించిన కర్ణాటక ఇమ్మిగ్రేషన్ అథారిటీ ఆఫ్ బెంగళూర్ అధికారులు నిందితుడైన యాస అఖిలేష్ రెడ్డి (33)ని అదుపులోకి తీసుకుని కొత్తపల్లి ఎస్సైకి సమాచారమిచ్చారు. ఎస్సై కొత్తపల్లి వెంటనే బయలుదేరి అక్కడికి చేరుకొని బెంగళూరు ఇమ్మిగ్రేషన్ అథారిటీ అధికారులను కలిసి నిందితుడిని సోమవారం నాడు అదుపులోకి తీసుకుని కరీంనగర్ తీసుకొచ్చామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్ తెలిపారు. నిందితుడిని కోర్ట్‌లో హాజరు పరచగా గౌరవ మేజిస్ట్రేట్ నిందితుడికి రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించారు.సోషల్ మీడియా వేదికగా ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్ తెలిపారు.

# వృద్ధుడు అదృశ్యం... కేసు నమోదు

**సూర్య,కోనరావుపేట**



పింఛన్ డబ్బులు తీసుకొస్తానని ఇంట్లో నుండి ఆటోలో సిరిసిల్లకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్లపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కల్లే పర్శయ్య(68) సోమవారం ఉదయం పింఛన్ డబ్బులు తీసుకొస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. పర్శయ్య రాత్రి అయినా తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు బంధువులకు ఫోన్ చేసి తెలుసుకున్న ఆచూకీ తెలియలేదు. దీంతో కుటుంబ సభ్యులు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి దర్యాప్తు చేపట్టారు. సిరిసిల్ల బస్టాండ్ ఆవరణలో సీసీ కెమెరాలు పరిశీలించగా కామారెడ్డి బస్సు ఎక్కి వెళ్లినట్లు సీసీ ఫుటేజ్‌లో పరిశీలించామన్నారు. ఆచూకీ తెలిసినవారు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి కి సమాచారం అందించాలని కోరారు.

# సర్దార్ రవీందర్ సింగ్‌ను గెలిపిద్దాం

**సూర్య కొత్తపల్లి**

మాజీ నగర మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిద్దామని కొత్త పెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోగానో కృషి చేసిన మహోన్నత మైన వ్యక్తి రవీందర్ సింగ్ అని కరీంనగర్ నగర అభివృద్ధికి అనేక రకాలుగా రవీందర్ సింగ్ కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అను మల్ల మిత్రమండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గడువు లోపు పనులు పూర్తి చేయండి

## - అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఒప్పందంలో పేర్కొన్న గడువులోపు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. ఈ మేరకు మంగళ వారం సాయంత్రం ఇక్కడి నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమై అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బిల్లులు రికార్డ్ చేయడంలో ఉద్దేశ్య పూర్వకంగా జాప్యం చేసి కాంట్రాక్టర్లను అధికారులు, సిబ్బంది ఇబ్బంది పెట్టినట్లయితే ప్రత్యేకాధికారి గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కు లేదా తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. పూర్తయిన పనికి సంబంధించి రికార్డులు సాధ్యమైనంత త్వరగా నమోదు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించక పోయినా, నిర్ణీతగడువులోగా పూర్తి చేయకపోయినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు సదరు కాంట్రాక్టర్ల పేర్లను బ్లాక్ లిస్ట్ లో చేర్చడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత కొత్త పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్ తదితరులతోపాటు ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# కాకతీయ కాలువలో పడి ఇద్దరు వ్యక్తులు మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మంగళవారం ప్రమాదవశాత్తు కాకతీయ కాలువ డిబిఎం15లో పడి మృతి చెందారు స్థానికుల కథనం ప్రకారం రేణిగుంట్ల సురేష్ (35) జూపాక శ్రీహరి (45) ఇద్దరు వ్యక్తులు కాలువలోకి స్నానం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పడిపోయారు. నీళ్లలో కొట్టుకుపోతుండగా స్థానికులు గమనించి ఒడ్డుకు చేర్చేలోపే మృతి చెందినట్లు తెలిపారు. సురేష్‌కు వివాహం కాలేదు. శ్రీహరికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహా శివరాత్రి కళ్యాణ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ శివాలయంలో మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవం సందర్భంగా పోస్టర్‌ను మంగళ వారం కమిటీ చైర్మన్ రామిడి శ్రీధర్ చేతుల మీదుగా



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాంబమూర్తి, శ్రీనివాస్, నాగన్న, రవి, విసెంబర్ అనిల్, సునీల్, సాయిరాం, దినేష్, మురళి పాల్గొన్నారు.

# సిరిసేడులో ఆరోగ్య మహిళా కార్యక్రమం

**సూర్య, ఇల్లందకుంట**

వైద్య ఆరోగ్యశాఖలో భాగంగా ప్రతి మంగళ వారం నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సిరిసేడు సబ్ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా



రక్త పరీక్షలు, రక్త పోటు, షుగర్, స్త్రీలకు సంబంధించిన ఉచిత నిర్ధారణ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్, నోటి క్యాన్సర్, మూత్ర నాళా ఇన్ఫెక్షన్ లకు సంబంధించిన నిర్ధారణ పరీక్షలు చేసి మందులను అందించారు. అనంతరం మండల వైద్య అధికారి డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసి దాస్, డాక్టర్ హిమజ, డాక్టర్ కళ్యాణ్, సి హెచ్ ఓ శ్యామల,ఎస్ ఎన్ మానస,ఏఎన్ఎంలు సత్యమ్మ,రజిత,ఆశలు పాల్గొన్నారు.

# 52 డివిజన్ లో మున్సిపల్ వార్డు కార్యాలయము ఏర్పాటు చేయాలని వినతి పత్రం

**సూర్య కరీంనగర్ టౌన్**

ముకరంపుర 52 డివిజన్ యందు సైనిక్ భవన్ కార్యాలయం యందు ఖాళీగా ఉన్న రూమునందు మున్సిపల్ వార్డు కార్యాలయము ఏర్పాటు చేయుటకు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ మాజిద్ అలీ కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి, మైనారిటీ సెల్ కరీంనగర్, కాంగ్రెస్ యూత్ డివిజన్ ప్రెసిడెంట్ మహమ్మద్ రహీం, హమ్మద్ షరీఫ్ ఉద్దీన్, మొహమ్మద్ అస్లం, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ బాలల పరిరక్షణ కమిటి సమావేశం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

గ్రామ బాలల పరిరక్షణ కమిటి తిమ్మాపూర్ మండలం అల్లునూరు 8వ డివిజన్ లో యుసిపిసి మీటింగ్ అంగన్ వాడీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఐసిపిఎస్ రమేష్ మాట్లాడుతూ బాల బాలికలు



ఎలాంటి వ్యామోహాలకులోను కావద్దని మోసపూరిత మాటలకు లోను కావద్దని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి చెప్పడం జరిగింది. సాయి కృష్ణ మాట్లాడుతూ 1098 గురించి మత్తుపదార్థలకు లోనై ఉంటే వారిని 1098 కి సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఏఎన్ఎం రోజా బాల బాలికల ఆరోగ్య సమ్యల గూర్చి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలకి అక్షరాభ్యాసము కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 8వ డివిజన్ స్పెషల్ ఆఫీస్ తిరుపతి డివిజన్ యొక్క పరిశుభ్రత గూర్చి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అంగన్ వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు సిఎలు, తల్లులు బాల, బాలికలు హాజరైనారు.

# పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- అవసరమైన మౌలిక వసతులు ఫర్నిచర్, ఇంటర్నెట్ టచ్ స్క్రీన్ లు ఏర్పాటు చేయాలి
- ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్, సోలార్ పవర్ ప్యానెల్స్,సీసీ టీవీలు ఏర్పాటు చేయాలి
- 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధన లక్ష్యంగా కార్యాచరణ
- పీఎం శ్రీ పాఠశాలల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశిత అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పీఎం శ్రీ పాఠశాలల పై సంబంధిత అధికార ులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పీఎం శ్రీ కింద మొత్తం 16 పాఠశా లలను ఎంపిక చేయడం జరిగిందని, వీటిలో నిర్దేశిత అభివృద్ధి పనులను అవసరమైన మౌలిక వసతులు,ఫర్నిచర్, ఇంటర్నెట్ టచ్ స్క్రీన్ లు, శు ద్ధమైన తాగునీరు, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ పరికరాలు, మేజర్ %డ% మైనర్, రిపేర్స్, స్మార్ట్ టీ.వి.లు, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్, సోలార్ పవర్ ప్యానెల్స్, సీసీ టీవీ కెమెరాలు, పుస్తకాలు మొదలగునవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద పాఠశాలలకు వచ్చిన నిధులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని,చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అకాడమిక్ పరంగా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.వచ్చే నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో జిల్లా నుంచి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని, పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు.పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను ఒకటికి రెండుసార్లు వారిచేత పునరావృతం చేయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, 16 స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "సూర్య" కథనానికి స్పందన

- మురికి కాలువను శుభ్రం చేయించిన అధికారులు

**సూర్య,రాయికల్**





మండలంలోని మూటపల్లి గ్రామంలో మురికి కాలువ చెత్త చెదారంతో నిండిపోయి మురికి నీరు రోడ్డుపై చేరడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంగళ వారం "సూర్య" దినపత్రిక లో "మురికి కాల్వ ఇలా.. ప్రయాణిం చేది ఎలా" అని శీర్షికన వార్త కథనం ప్రచురితమైంది. కాగా ఇట్టి కథనానికి స్పందిం చిన జిల్లా అధికారులు మురికి కాల్వ యొక్క పరిస్థితి,ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి స్థానిక అధికారులతో వివరాలు సేకరించి,ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించడంతో స్థానిక గ్రామ కార్యదర్శి దేవదాస్ గ్రామంలోని మురికి కాలువను గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.మురికి కాలువ శాశ్వత నిర్మాణం కోసం నిధులు మంజూరు కోసం తగిన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు నివేదించినట్లు గ్రామ కార్యదర్శి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల మురికి నీటి సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన "సూర్య" దినపత్రికకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య ఎఫెక్ట్

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

- విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం - మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**




త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారం గాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

### నిరుద్యోగులకు అండగా ఉండేందుకే రాజకీయాల్లోకి

- నరేందర్ రెడ్డి

పట్టభద్రుల సమస్యల పరిష్కారం తో పాటు.. నిరుద్యోగులకు అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్టు వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పోరాడుతానని, నిరుద్యోగ పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు .బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు అమ్మే అవ్వ ఒక్కసారిగా కుప్పకూలింది

- మంథని చౌరస్తాలో వృద్ధురాలి హఠాన్మరణం

**సూర్య మంథని**



మంథని కూరగాయల మార్కెట్లో రోజువారి కూరగాయల అమ్ముతూ, మధ్యాహ్నం వేళలో మంథని చౌరస్తా పక్కన కూరగాయల అమ్మే అవ్వ ఆకస్మాత్తుగా అస్వస్థతకు గురై సొమ్ము సిల్లి పడిపోయి ప్రాణాలు విడిచింది. భూపాలపల్లి జిల్లా పల్లి జిల్లా కాటారం మండ లం గంగారం గ్రామా నికి చెందిన చీర్ల శంకరమ్మ (65) మంథని చౌరస్తాలో కొంతకాలం నుంచి కూరగాయలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తుంది. రోజులాగే కూరగాయల అమ్ముతున్న ఆమె అకస్మాత్తుగా సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించే లోపే ఆమె కన్ను మూసింది. తమతో నిత్యం సరదాగా మాట్లాడే శంకరమ్మ హఠాన్మరణంతో తోటి కూరగాయల వ్యాపారులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికలల్లో విజయఢంక మోగించాలి

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


**సూర్య, చొప్పదండి**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆరెస్ విజయడంకా మోగించాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంక రవిశంకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు ఇచ్చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తల అభిప్రాయ సేకరణను బలంగా పరిణగలోకి తీసుకుంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్రెడ్డి, ఆర్నకొండ సింగిల్విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్లు ఆరెల్లి చంద్ర శేఖరౌడ్, గడ్డం చుక్కారెడ్డి, నాయకులు కొత్త గంగారెడ్డి, చీకట్ల రాజశేఖర్,వెల్మ శ్రీనివాస్డి,లోక రాజేశ్వర్రెడ్డి,మాచర్ల వినయ్, బందారపు అజేయ్కుమార్, కొత్తూరి మహేశ్,గాండ్ల లక్ష్మణ్,సీపెల్లి గంగయ్య, గొల్లపెల్లి శ్రావణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగాపూర్ లో... ఘనంగా రెండో రోజు బ్రహ్మోత్సవాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని శ్రీ పద్మా గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. మొదట నవ కలశ పూజ చేసిన అనంతరం పవిత్ర జలంతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్ర పఠణం చేస్తుండగా శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, మాజీ ఎంపి కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు, మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్, కిషన్ రావు దంప తులు, ప్రణవ్ బాబు పాల్గొ న్నారు. అనంతరం స్వామివారి రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మతో పాటు, కష్టోజ్జల రాజేశ్వర శర్మ, కశ్యప్ శర్మ, కిరణ్ శర్మ, ఆలయ అర్చకులు రఘునాథ ఆచార్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకోసం ఎస్సారార్ ప్రభుత్వ అటనామస్ కళాశాలలో చేరాలి

## - జూనియర్ కళాశాలల్లో అధ్యాపకుల ప్రచారం

**సూర్య గంగాధర**

అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యా, ఉపాధి నైపుణ్యాల కోసం కరీంనగర్ లోని శ్రీ రాజ రాజేశ్వర ప్రభుత్వ అటనామస్ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో చేరండని అడ్మిషన్ల బృందం బాధ్యులు అదనపు పరీక్షల నియంత్రణ ాధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి అన్నారు. గంగాధరలోని వివిధ జూనియర్ కళాశాలల్లోని నూతన విద్యార్థులతో మాట్లాడారు. ఎస్సారార్ కళాశాల అడ్మిషన్ల బృందం సభ్యులు డా. చిలువేరి ప్రవీణ, ఏ స్వరూప రాణి, సిహెచ్ మృదుల, జి వెంకటేష్ మండలంలోని ఆదర్శ పాఠశాల, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి విద్యార్థులకు కర పత్రాలను పంపిణీ చేశారు. రెండు కళాశాలల ప్రిన్సిపాల్స్ , అధ్యాపక బృందంతో కలిసి గోడ పత్రికను, అడ్మిషన్ కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సారార్ కళాశాల 68 సంవత్సరాల సుదీర్ఘ ఘన చరిత్ర గలదని, 'న్యాక్ ఏ గ్రేడుతో పాటు అటనామస్ హోదా కలిగిన అతిపెద్ద కళాశాలని



తెలిపారు. కళాశాల 36 డిగ్రీ కోర్సులను, 11 పీజీ కోర్సులతో పాటు విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా వివిధ సర్టిఫికెట్ కోర్సులనంది స్తుందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందించే ఆధునిక డిగ్రీ కోర్సులైన బీఎస్సీ డాటా సైన్స్, బీఎస్సీ హానర్స్ బీసీఏ, బీకాం సీఏ, బిజినెస్ అనలిటిక్స్, బీకాం- ఫైనాన్స్, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్, బయోటెక్నాలజీ, మైక్రో- బయాలజీ, క్రాప్ ప్రొడక్షన్, ఫిషరీస్, ఫుడ్ సైన్స్, బీఏ లను అందిస్తుందని పేర్కొన్నారు. విశాలమైన, డిజిటల్ తరగతి గదులు, అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ప్రయోగశాలలు, వర్చువల్, స్మార్ట్ బోర్డులు, సుదీర్ఘ బోధన,పరిశోధన అనుభవం, డాక్టరేట్, నెట్, సెట్ అర్హత కలిగిన అధ్యాపకులు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ఆటమైదానం, మహిళలకు హాస్టల్ వసతి, ఇండోర్ స్టేడియం ఉందన్నారు. విద్యార్థులలో పుణ్యం పెంపొ%శీ%దించే టీఎస్కేసీ సేవా భావం ఎన్ఎస్ఎస్, పరిశోధన వైపు ప్రోత్సహించే జిజ్ఞాస వంటి అనేక కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల దోస్త్" వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో కళాశాలలో ది అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్లు ప్రచారాన్ని నిర్వహించిన అధ్యాపక బృందాన్ని ఎస్సారింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కలువకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ నితిన్ పాఠక్, టి రాజయ్యలు, దోస్త్ సమన్వయకర్త డాక్టర్ ఆర్ రామకృష్ణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ప్రవీణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, గంగాధర జూనియర్ కళాశాల ఇంచార్జీ పిన్సిపాల్ గోపాల్, ఏ స్వరూప రాణి, సిహెచ్ మృదుల, జి వెంకటేష్, అధ్యాపకులు మురళి కృష్ణ, మహేందర్ రెడ్డి, రవి, ఇందురా, ఇందిరా, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వదేశీ మేళాలో ప్రారంభమైన ఉద్యోగ మహోత్సవ్

## - ఉద్యోగ స్టాల్స్ ను ప్రారంభించిన స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు

## - జాబ్ మేళాకు భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ , యువకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్వదేశీ మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం మంగళవారం రోజున కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఇట్టి ఉద్యోగ మహోత్సవ్ ప్రోగ్రామ్స్ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్కు హరీష్ బాబు ప్రారంభించారు. 110 కంపెనీలు, వివిధ సంస్థలు ఇక్కడ ఉద్యోగ స్టాల్స్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో దాదాపు 6000 నిరుద్యోగ యువతీ యువకులు జాబ్స్ కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్వదేశీ మేళ బాధ్యులు ముక్కు హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను సంబంధించి ఇక్కడి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని, 210కి పైగా స్టాల్స్ బుధవారం నుండి పూర్తిస్థాయిలో ప్రారంభమ వుతయన్నారు. ఉద్యోగాల కల్పన కోసం 110 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేశారని , దాదాపు 1000 మందికి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ఉద్యోగ మహోత్సవ్ కార్యక్ర మం ఇక్కడ జరుగుతుందన్నారు. స్వదేశీ మేళా కో కన్వీనర్ కల్లెం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున పది గంటల నుండి ఒంటిగంట వరకు పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా పిటిసి సూపరింటెంట్ శ్రీనివాస సుంకర , మాజీ డిఆర్డిఓ డైరెక్టర్ డాక్టర్ సతీష్ రెడ్డి. , విజయానంద్ , ఇంద్రసేనా రెడ్డి లాంటి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం వేళ ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు 6 నుండి 9.30 వరకు ఉంటాయని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, గంప వెంకటే,, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగాకు ఎంపికవ్వాలి

## - తెలంగాణ యోగ సంఘం చైర్మన్ రవీందర్ సింగ్ - జాతీయ క్రీడాకారులకు ఘనంగా సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతీయస్థాయి యోగా పోటీలో అద్భుత ప్రదర్శన కనబరచి కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో క్రీడాకారులు అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికవ్వాలని తెలంగాణ యోగా సంఘం చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఈనెల 13 నుండి 16వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో జరుగనున్న 49వ జాతీయస్థాయి సీనియర్స్ యోగాసనా స్పోర్ట్స్ చాంపియన్షిప్ పోటీలో పాల్గొనే తెలంగాణ రాష్ట్రానికి కరీంనగర్ జిల్లా నుండి 14 మంది ఎంపికయ్యారు. ఈ క్రీడాకారులకు మంగళవారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణలో యోగా అనగానే స్పురణకు వచ్చేది కరీంనగర్ జిల్లా, ఈ స్ఫూర్తితో కేవలం జాతీయస్థాయికే పరిమితం కాకుండా అంతర్జాతీయస్థాయి ప్రాతినిధ్యమే లక్ష్యంగా కరీంనగర్ క్రీడాకారులు రాణించాలన్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికై తెలంగాణతోపాటు కరీంనగర్ జిల్లా కీర్తిని ఇనుమడించేయాలని కోరారు. తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను సహజంగా ప్రదర్శిస్తే అంతర్జాతీయస్థాయికి ఎంపికవుతారని తెలిపారు. గత కొన్నేళ్లుగా మన రాష్ట్రం ప్రత్యేకించి కరీంనగర్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలో విశేషంగా రాణిస్తున్నారని చెప్పారు. ఉన్నతమైన లక్ష్యసాధనతో అంతర్జాతీయస్థాయికి ఎదగాలని జిల్లా యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ తెలిపారు. అనంతరం జాతీయస్థాయి



పోటీల్లో పాల్గొంటున్న ఎం చరణ్ తేజ, జి అభిషేక్ గౌడ్, ఎస్ శ్రీనిధి, బి ప్రవలిక, బి నిర్మల, జే ఆమని, బి సమత, ఎస్ శైలజ, ఆర్ శ్రీనివాస్, కె శ్రీలత, ఎం రమాదేవి, ఎల్ కోటేశ్వరరావు, స్వరూప చారి, ఎం ఉదయ్ కిరణ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ బాధ్యులు, కోచ్ లు కిష్టయ్య రామకృష్ణ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుడు పై దాడిని ఖండిస్తున్నాం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి**



రామరాజ్యం ముసుగులో చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నాం సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ ఎంతో కృషి చేశారు. రంగరాజన్ లౌకికవాది ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునే చర్యగా ఉందన్నారు. ముఖ్యంగా రంగరాజన్ పై దాడి చేసిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇటువంటి దాడులు మళ్లీ జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మతోన్మాదం పేరు పై దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు మళ్లీ ఆయన మీదనే విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని కాజీపూర్ గ్రామంలో మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల శాఖ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతాన్ని భారతీయ జనతా పార్టీకి రూపొందించి ఏ రోజైతే మనం పేద ప్రజలకు పక్కా ఇల్లు వైద్యం, వారి పిల్లలకు మంచి విద్యను అందించినప్పుడే దేశం అభివృద్ధి పదంలో నడుస్తుంది అని నమ్మిన గొప్ప నాయకుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కడార్ల రతన్ కుమార్ కోమటిరెడ్డి అంజన్ కుమార్ సోమినేని కరుణాకర్ బైరెడ్డి వంశీ గుడిసెల రంజిత్ ఇల్లెందుల ఆనంద్ తదితరులతో పాటు కాజీపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చొప్పదండి పిఎస్‌లో రెడ్డి జేఏసీ ఫిర్యాదు

**సూర్య చొప్పదండి**




కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలని చొప్పదండి మండల రెడ్డి జెఏసి బృందం చొప్పదండి పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.రాజ్యాంగ బద్దంగా ఎమ్మెల్సీగా ఎన్నికై రాగద్వేషాలకు అతీతంగా నడుచుకుంటానని ప్రమాణం చేసిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ అందుకు విరుద్ధంగా వరంగల్ సభలో రెడ్డి కులస్తులను కించపరిచే విధంగా దూశించారని,రెడ్డిల మనోభావాలు దెబ్బ తినే విదంగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలని ఎస్ ఐ అనూష ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రూపురెడ్డి సైలాబ్ సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కంకణాల రాజిరెడ్డి, గన్ను నరసింహా రెడ్డి, కార్యదర్శి గుర్రం రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి మణి శంకర్ రెడ్డి, వెల్మ రఘుపతి రెడ్డి, ముస్కె వెంకట్ రెడ్డి, మనోహర్ రెడ్డి, నవీన్ రెడ్డి, రాజిరెడ్డి, అంజిరెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల బరిలోకి దిగడం లేదు

## - కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరికృష్ణ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరికృష్ణ రెడ్డి ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలో డాక్టర్ల కొరతను పరిగణనలోకి తీసుకుని ఉన్నతాధికారులు తన రాజీనామా లేఖను వైద్య శాఖ ఉన్నతాధికారులు ఆమోదించలేదని ఆయన తెలిపారు. తన రాజీనామాపై హైకోర్టును ఆశ్ర యించి వారం రోజులపాటు న్యాయపోరాటం చేసిన ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకూల తీర్పు రాకపోవడంతో, ఈసారి పట్ట భద్రుల ఎన్నికల్లో బరిలోకి దిగాలని తీసుకున్న నిర్ణయాన్ని ఆయన ఉపసం హరించుకున్నట్లు వెల్లడించారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించే దుకు సిద్ధమయ్యాను. అయితే, కాలుషిత రాజకీయాల ప్రభావంతో ప్రస్తుత పరిస్థితుల్లో స్పందించలేకపోయాను అని చెప్పారు .సమాజానికి విశ్వసనీయమైన, పారదర్శకమైన సేవలను అందించడమే తన ప్రధాన లక్ష్యం అని, దీనిపై తన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని డాక్టర్ హరికృష్ణ రెడ్డి స్పష్టం చేశారు.

# వేసవి కాల ముందస్తు కార్య చరణ చర్యలు

## - కరీంనగర్ సర్కిల్ కార్యాలయం సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు

**సూర్య కరీంనగర్ టౌన్**

రోజు రోజుకు ఎండలు విపరీతంగా పెరగడంతో విద్యుత్ డిమాండ్ కూడా క్రమేపి పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా వేసవి కాల ముందస్తు కార్య చరణ చర్యలు చేపట్టామని కరీంనగర్ సర్కిల్ కార్యాలయం సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 న 15998 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు అయ్యిందని తెలిపారు . సర్కిల్ పరిధిలో ఈ నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 731.78 %వీజ% 10.02.2025 రోజున 11.255 మిలియన్ యూనిట్లు నమోదు అయ్యిందని , రాబోయే మూడు నెలల్లో కూడా గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగే అంచనాల ప్రకారం గత మూడు నెలల నుండి వేసవి కాల ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా సరిపడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు . ఇందులో భాగంగా 178 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని,121 ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని , సబ్ స్టేషన్ లో 6 పవర్ ట్రాన్స్ఫార్మర్లను నెలకొల్పామని , 5 పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం కూడా పెంచామని వివరించారు . ప్రకృతి వైపరీత్యాల సమయంలో గాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/ నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా



సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కొత్తగా 39 ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటు చేశామని చెప్పారు . అవసరం మేరకు కొత్త ఫీడర్ల ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరి కల్లా మిగతా పనులను పూర్తి చేస్తామని వివరించారు. పూర్తిగా వేసవికి సన్నద్ధం అయ్యామని ఎటువంటి అంతరాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ముందస్తుగా వేసవి కార్యచరణ సిద్ధం చేసుకోవడం వలన ఇదంతా సాధ్యమైందని తెలిపారు .



### నియామకాలు, యూనియన్ గుర్తింపు కోసం ఎల్ఐసి ఉద్యోగుల ధర్నా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి లో వెంటనే క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ కేడర్లలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, అలాగే ఎమర్జెన్సీ టైంలో రద్దు చేసిన యూనియన్ గుర్తింపును పునరుద్ధరించాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వామన్ రావు డిమాండ్ చేశారు. ఈ రెండు డిమాండ్ల సాధన కోసం జాతీయ స్థాయిలో యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి డివిజనల్ మేనేజర్ నారాయణ కు మెమో రండం అందజేశారు. ఈ సందర్భంగా డివిజనల్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలలో వ్యాపారం మూడు రెట్లు పెరిగినప్పటికీ సిబ్బంది బాగా తగ్గిపోయారని, దీనివల్ల సిబ్బందిపై అదనపు భారం పడుతున్నదని ఆయన అన్నారు. పాలసీ దారులకు మరింత మెరుగైన సేవ అందించడం కోసం క్లాస్ త్రీ %డ% క్లాస్ ఫోర్ కేడర్లలో వెంటనే నియామకాలు చేపట్టాలన్నారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో యూనియన్లకు ఎన్నికలు నిర్వహించి గుర్తింపుని ఇచ్చారని ఎమర్జెన్సీ టైంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భావ ప్రకటన చేసినందుకు రద్దు చేసిన గుర్తింపును ఇప్పటివరకు తిరిగి ఇవ్వలేదని ఇది చాలా గర్హనీయమని అన్నారు. ఉద్యోగులలో దాదాపు 90 శాతం సభ్యత్వం ఉన్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ కు వెంటనే గుర్తింపు ఇవ్వాలని ఇందులో ఏమాత్రం ఆలస్యం తగదని దీనికోసం మరిన్ని పోరాటాలు చేయడానికి అయినా సిద్ధమే నని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో డివిజనల్ నాయ కులు సూర్యకళ బసవేశ్వర్ అనుపమ శ్రీలత, డి వో యూనిట్ నాయకులు మహేష్ ప్రభాకర చారి, బ్రాంచ్ వన్ నాయకులు డి శ్రీనివాస్ బి శ్రీనివాస్ లతోపాటు డివిజనల్ ఆఫీస్ బ్రాంచ్ వన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### రుక్మాపూర్ మోడల్ స్కూల్లో "ఫ్లో బస్ "సైన్స్ ప్రోగ్రాం

**సూర్య చొప్పదండి**

విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాల మీద ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టిన ప్రయోగశాల బస్సు (ఫ్లోచర్ (ఆన్ వీల్స్) మంగళవారం ఆదర్శ పాఠశాల రుక్మాపూర్ కు చేరింది.జిల్లా సైన్సు అధికారి జైపాల్ రెడ్డి, ఏఎండి అశక రెడ్డి, జీసీడీ కృపారాణి, పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ ఈ ఫ్లో బస్ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. ఈ ప్రయోగశాల బస్సులో రోబోటిక్స్, ఆడి ప్రింటింగ్, ఏ ఐ లాంటి 30. అంగాలపై నమూనాలను ప్రదర్శించారు. సుమారు 600 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు వివిధ. నమూనాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు మధులాష్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం స్ఫూర్తి తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలంగాణలో ఇప్పటికి 22 జిల్లాల్లో ఈ బస్ సందర్శించిందని తెలిపారు. యువతలోని ప్రతిభను వెలికి తీయటానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో కళాశాల ఉపాధ్యాయిని, పాధ్యాములు పాల్గొన్నారు.

### 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వరంగల్ ఏరియా -3 అడ్వైజర్లుగా అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్ ఎన్నిక.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆరోగ్యంగా ఉండాలంటే నడక, జిమ్, స్విమ్మింగ్, యోగా, సైక్లింగ్, లాఫింగ్ క్లబ్ లలో చేరండి ఆరోగ్యంగా ఉండండి అని ఎం.ప్రభావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ప్రతి రోజు నడకతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని వాకర్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి హన్మకొండలోని టిటిడి కళ్యాణ మండపంలో 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ గవర్నర్ కె.భారతితో కలిసి కేబినెట్ ప్రమాణ స్వీకార స్వీకారోత్సవ సమావేశంలో ప్రసంగించారు. ఈ సమా వేశంలో శ్రమానంద%శీ%, నాగభూషణం, కృష్ణకు మారి, కుమార స్వామిగౌడ్, లక్ష్మీనారాయ ణ, శ్రీనివాస్ గౌడ్, సారంగపాణి, గోపాల్ రెడ్డి, రాజు ఉమ్మడి జిల్లా వాకర్ అసోసియేషన్ల జిల్లా ప్రతినిధులు , వరంగల్ ఏరియా -3 పరిధిలోని పిఎస్ టి లు పాల్గొన్నారు. 303 డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కేబినెట్లోకి అడ్వైజర్లుగా "అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్" లు ఎన్నికైనారు. జి.రవీందర్, జి.రమణారెడ్డి, సర్వయ్య, జి.కోటేష్, వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లుగా, పి.కిషన్ రావు, కెసి మూర్తి, రఘునందన్ రాజు, ఎస్.సంపత్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు గా, నరసింహస్వామి, రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మధుసూదనచారి, శ్రీనివాస్, ఆ%శీ%జిబాబు కుమార్, సుమన్, వెంకటేష్, అశోక్, స్వామి లు ఎన్నికై , ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని ఉమ్మడి జిల్లా వాకర్ అసోసియేషన్ల కమిటీ సభ్యుల పక్షాన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వరంగల్ ఏరియా -3 అడ్వైజర్స్ గా అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి ఎన్నికయ్యారని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవం సమావేశంలో పాల్గొని వారిని అభినందించారు.

### జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతాం..లాయక్ పాషా

**సూర్య సిరిసిల్ల టౌన్**



సంఘాన్ని బలోపేతం చేసుకుంటే సభ్యులకు న్యాయం జరుగుతు దని, జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు.మంగళవారం సిరిసిల్లలో టీయూడబ్ల్యూజే 143 ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘాన్ని బలోపేతం చేసే దిశగా, నూతన కమిటీల నియామకంపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వేములవాడలో నిర్వహించిన జర్నలిస్టుల మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సంఘాన్ని బలోపేతం చేసుకుంటే సభ్యులకు న్యాయం జరుగుతుందని,ప్రభుత్వ నుండి రావలన హక్కుల సాధన కోసం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. త్వరలోనే నూతన కార్యవర్గాన్ని నియమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ప్రవీణ్,ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి సామల గట్టయ్య,రఫిక్,సత్య నారాయణ,కిరణ్ ,ప్రసాద్,మధు,అనిల్,శేఖర్ ప్రవీణ్ లు పాల్గొన్నారు.

### ఘనంగా తాజా మాజీ సర్పంచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు, సీనియర్ జర్నలిస్టు పీవీ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెర్కారి శ్రీధర్ రావు, పల్లె తిరుమల రావు, కొప్పుల రవీందర్ రావు, కొండు నగేష్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మొలుమూరి శ్రీనివాస్, ఆసం తిరుపతి, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బోగే సతీష్, కెక్కర్ల చిన్న సమ్మయ్య, ఉడుత శంకర్, పబ్బ వెంకటేష్, కెక్కర్ల ఉష, అశోక్, కెక్కర్ల మోహన్, జక్కుల మహేష్, ఓరం అనిల్ వర్మ, తొగరు అఖిల్ వర్మ, బెజ్జాల రాము లు, బెజ్జాల రాజేందర్, కండె భూమేష్, కొవ్వూరు సురేష్, అంగూరి రాజయ్య, మన్నాల సతీష్, బెజ్జాల అవినాష్, మద్దెల జగదీష్, గద్దం అనీష్, బెజ్జాల ప్రేమ్ చందు, దాసరి సుమన్, దాసరి గణేష్, మేకల రమేష్, దండ తిరుపతి, సింగనవేణి రవి, శివ పటేల్, కూన నగేష్, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, చిదురాల శివ, భద్రపు కృష్ణకర్, పెగడ పూర్ణచందర్, సల్పాల సంపత్, పెయ్యల రమేష్,కండె భూమేష్, తీగల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ గా అడ్వకేట్ నిషాని రామచంద్రం

**సూర్య కరీంనగర్ టౌన్**




బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి చెందిన అడ్వకేట్ నిషాని రామచంద్రం ని బీఎస్పీ అధినేత్రి బెహన్ జీ మాయావతి గతనెల 29 న జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశం లో నియమించారు. న్యూ ఢిల్లీ లో మాయావతి నివాసం లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రజల నుండి సేకరించిన విరాళాలు కేంద్ర కమిటీకి మొత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 5,00,000/- రూపాయలు అందజేశారు. నిషాని రామచంద్రం గత 20 సంవత్సరాల నుండి బహుజన్ సమాజ్ పార్టీ లో గ్రామ స్థాయి కార్యకర్త నుండి పని చేస్తూ అనేక భాధ్యతల్లో పని చేశారు. మానకొండూర్ అసెంబ్లీ నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. కరీంనగర్, సిద్దిపేట జిల్లాలకు అధ్యక్షులుగా పని చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బహుజన ఉద్యమ, సామాజిక రాజకీయ శిక్షణ తరగతులు బోధిస్తూ అమ్ముడుపోని కార్యకర్తల ను తయారు చేశారు. కరీంనగర్ జిల్లాలో పార్టీ ని చాలా బలోపేతం చేశారు. పూలే సిద్ధాంతం ను ఈ ప్రాంతం లో పరిచయం చేసిన వ్యక్తి నిషాని రామచంద్రం. మారుమూల గ్రామం అయినా చీలాపూర్ లో జన్మించి కరీంనగర్ లో ఎస్సరార్ డిగ్రీ కళాశాల లో బి ఎస్సీ పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీ నుండి న్యాయ శాస్త్రం లో పట్ట పొంది కరీంనగర్ జిల్లాలో న్యాయవాది గా పని చేస్తూ పార్టీ ని బలోపేతం చేశారు. ఇంత గొప్ప పదవి రావడం పట్ల ప్రజలు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ భాధ్యతలు రావడానికి సహకరించిన రాజ్య సభ సభ్యులు సెంట్రల్ కో ఆర్డినేటర్ రామ్ జీ గౌతమ్ కి, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ లకు ధన్యవాదములు తెలిపారు.

### గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలి.

**- బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ**

**సూర్య కోనరావుపేట**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ అన్నారు.కోనరావుపేట మండలం ధర్మారం లో ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... టీచర్ , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ల కొరకు పార్టీ ఆదేశానుసారం అన్ని గ్రామాల్లో ఇన్చార్జిలను నియమించడం జరిగిందని అన్నారు. టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి ల గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.బిజెపి అంటేనే క్రమశిక్షణతో కూడుకున్నది ,నాయ కత్వం పై నమ్మకాన్ని నిలబెట్టుకుంటే గెలుపు దానంతట అదే వస్తుందని తెలిపారు.అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చింతల పర్శరాములు, కోశాధికారి మైలారం వెంకటేష్ కార్యదర్శి వెల్పుల తిరుపతి,సీనియర్ నాయకులు అంబోజ లక్ష్మీనారాయణ , మష్టం శ్రీనివాస్ బొల్లారం తిరుపతి,అన్నవేని రాములు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

## - పట్టభద్రుల నామినేషన్లలో 32 తిరస్కరణ - ఉపాధ్యాయుల నామినేషన్లలో 1

సూర్య కరీంనగర్ ప్రతినిధి

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్ వేయగా 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లు ఆమోదించారు.మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారు.



మంగళవారం నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నామినేషన్ వేసిన వారి సమక్షంలో నిర్వహించారు.

### నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి**

ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ల సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. కొంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని తెలిపారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం నామినేషన్ తీసుకునే తేదీల్లో హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థుల నుండి అభ్యంతరాలు కోరారు. తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన వారి సందేహాలను నివృత్తి చేశారు. తిరస్కరణకు గల కారణాలను వివరంగా అభ్యర్థులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

## - సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

సూర్య జగిత్యాల

రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు-పిల్లల వేధింపులు, అభద్రత, నివారణ అన్న అంశముపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం మియాపూర్ కు చెందిన గండి వీరేశం అనే వృద్ధుడు కొడుకు, కోడలు తిట్టి ఇంటి లో నుంచి వెళ్లి పొమ్మనడంతో మనస్తాపం తో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనకు కారకులైన కొడుకు,కోడలు పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు వీరేశం మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యల వంటి



బాధాకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు కొడుకులు,కోడళ్లు,కూతుర్లు పట్టించుకోక పోవడం , వయోవృద్ధులైన తల్లిదండ్రులను హింసకు గురిచేయడం, బలవంతంగా వారి ఆస్తులను తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకో వడం, వంటి విపరీత ధోరణులు కన్పిస్తున్నాయ న్నారు. జిల్లాలో పలువురు నిరాదరణకు గురైన వయోవృద్ధులు తమ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారని,కౌన్సెలింగ్ చేస్తే కొందరు ఆదరిస్తున్నారని,మరి కొందరు వినక పోతే జిల్లాలోని జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ల ఆర్డీవోల వద్దకు వారిని తీసుకు వెళ్లి పరిష్కారా నికి కృషి చేస్తున్నామన్నారు. .ఆర్థిక,ఆరోగ్య సమస్యల ఒత్తిళ్లతో వృద్ధులు తీరని అభద్రతకు గురవుతున్నారని ,నివారించడానికి వారిని ఆద రిస్తూ జాగ్రత్తగా చూసుకోవడం వారి కొడు కులు, కోడళ్లకు, కూతుర్లకు, వారి పిల్లలతో సహా అందరి పవిత్ర కర్తవ్యమన్నారు.ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్పుల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హ న్మంత రెడ్డి,బొల్లం విజయ్, ఎం.డి.యకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, డిండిగాల విఠల్, సూర్యనారాయణ రాజు,వేముల దేవరాజం, పూటూరి గౌరీశంకర్, సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజ్,మానాల కిషన్,సింగం గంగాధర్, ,నక్క ఇంద్రయ్య, కండ్లె గంగాధర్, దుబ్బేశం, నారాయణ, సయ్యద్ యూసుఫ్,ఎం.డి.ఎక్బాల్, జాఫర్,కాలగిరి గంగారెడ్డి, పబ్బా శివానందం, వొజ్జల బుచ్చిరెడ్డి,వి.ప్రభాకర్ రావు, రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ,,కస్తూరి సుధాకర్,, జంగిలి రామానందం,కుంటాల కిషన్, ఉప్పుగల్ల మురళి, వేణుగోపాల్ రావు, మహిళా ప్రతినిధులు బైరి రాధ,కస్తూరి శ్రీ మంజరి, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మీ,జిల్లా,డివిజన్,వివిధ మండలాల సీనియర్ సిటిజన్స్ ,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు

సూర్య -కోరుట్ల



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళ వారం కోరుట్ల పట్టణంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పండిట్ దీన్ దయాళ్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అవసరాలు తీర్చగలిగే సిద్ధాంతమైనా ఏకాత్మ మానవతా వాద సిద్ధాంతకర్త భరతమాత ముద్దుబిడ్డ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ సేవలను కొనియాడారు. చిన్నతనం నుండి తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న మహనీయుడు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అన్నారు. దీన్ దయాళ్ అడుగు జాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్, విగ్రహ వ్యవస్థాపకులు కైరంకొండ రాజేశం, పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, సుదవేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్, చిరుమళ్ల ధనుంజయ్, ఇందూరి సత్యం, ఎర్ర రాజేందర్, ముల్క ఆంజనేయులు, చరణ్, పెండెం గణేష్, గిన్నెల అశోక్, భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్, జిల్లా నాయకులు సాగిడే మహేష్, తోట దుర్గాప్రసాద్, ధామ శ్రావణ్, మేకల గణేష్, చాంద్ పాషా, వాసం లోకేష్, కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం స్వచ్ఛభారత్

**- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్**

సూర్య ఇబ్రహీంపట్నం



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమని ఇందులో సుమారు 140 కోట్ల మంది ప్రజలు భాగస్వాములవుతున్నారని జగిత్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ అన్నారు. "స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మిచ్చమ్మ ఛారిటీ ఆవాసంలోని విద్యార్థులకు ఆరోగ్య కిట్లను, డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం కూడా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణం జరుగుతుం దన్నారు. మనం అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్యం అత్యంత ప్రధానమని,మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవ డంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించడం ఒక్కటే మార్గమ న్నారు. ఆవాస విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణతో పాటు మంచి ఆలోచన విధానంతో ముందుకు వెళ్తూ అనుకున్న లక్ష్యాలను సాధించి రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐదు వస్తువులతో కూడిన ఆరోగ్య కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి కందుకూరి కరుణశ్రీ , సోషల్ వర్కర్ గోనేపల్లి గంగాధర్ ,మిచ్చమ్మ ఆవాస ఇన్చార్జి ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాషాభివృద్ధికి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి

సూర్య,రాయికల్2



మండలంలోని తాట్లావాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంప్లెక్స్ సముదాయం ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో తెలుగు భాషాభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకోవాలని తాట్లవాయి పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ సూచించారు. రాయికల్,మేడిపల్లి ,భీమారం మండలాలకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులకు ఐయఫ్ పి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ వినియోగం పై ఒకరోజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు బోధన లో ప్రణాళిక ప్రకారం సాంకేతిక పరికరాలను ఉపయోగించి భాషా విజ్ఞానం విద్యార్థులకు అందజేయాలని కోరారు.తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా పదవతరగతి పరీక్షలకు సిద్ధం మయ్యే విద్యార్థులకు ఇచ్చిన సలహాలను సూచనలను వినిపించారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాధికారి యస్ రాఘవులు, మండల ఆర్ పి లు చెరుకు మహేశ్వర శర్మ సిద్ది గంగారాజం యం.నారాయణ గౌడ్ యస్.లక్ష్మి. సి ఆర్.పి సత్యం రాయికల్ మేడిపల్లి భీమారం మండలాల ఉన్నతపాఠశాలకు చెందిన తెలుగు భాష ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

సూర్య, నాగిరెడ్డి పేట్



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై చర్చించారు.రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ,జెడ్పిటిసి, ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరవేసేందుకు పార్టీని ప్రతిష్టము చేయాలని కేటీఆర్ నాయకులకు సూచించి కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి అభ్యర్థులను బరిలో దింపాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారని మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి తెలిపారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ సంపత్ గౌడ్,నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరావు, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల

సూర్య- కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జగిత్యాల జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అధ్యక్షతన, కోరుట్ల అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎలక్షన్ కన్వీనర్ సుధ వేణి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొని జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ గురించి దిశా నిర్దేశం చేశారు. ఇట్టి కార్యక్రమంలో , జగిత్యాల జిల్లా ప్రభారీలు రంజిత్ మోహన్ జి, జగిత్యాల జిల్లా కన్వీనర్ ,వడ్డేపల్లి శ్రీనివాసన్, కో కన్వీనర్ గుంటుక సదాశివ్, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎలక్షన్ అసెంబ్లీ కన్వీనర్ దొనికెల నవీన్ ,టీచర్స్ ఎమ్మెల్సీ మండల కన్వీనర్లు మారు జనార్దన్ రెడ్డి , రాఘవులు ,సతీష్ అంబల్ల సుదర్శన్, శ్రీకాంత్ , మండల అధ్యక్షులు పంచర్ విజయ్ , సంపూర్ నరేందర్, విట్టల్ రాజేందర్ రెడ్డి, మేకల గణేష్ ,పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి గిన్నెల శ్రీకాంత్ , పాతర్ల మణిదీప్ ,అల్వాల వంశి, అల్వాల మని ,ఆడెపు ప్రణయ్, కొమ్ము నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే సూచిక బోర్డు ఏర్పాటు చేశాం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల గ్రామీణ మండలం అంబారి పేట 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే దేవాలయం వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేశామని, ఏ మతాన్ని గానీ వ్యక్తులను గానీ కించపరచాలనే ఉద్దేశం మా గ్రామస్తులకు లేదని అంబారిపేట గ్రామస్తులు స్పష్టం చేశారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు అన్య మత ప్రచారం నిషేధం అంటూ సూచిక బోర్డు ఏర్పాటు చేయగా ఆ బోర్డును తీసివేయాలంటూ ఓ వ్యక్తి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ సూచన బోర్డును తొలగించాలని గ్రామస్తులపై ఒత్తిడి చేయడంతో మంగళవారం మధ్యాహ్నం గ్రామస్తులందరూ అధికారుల చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా



పలువురు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ గంగాధర్ హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ గ్రామానికి కొంతమంది క్రిస్టియన్ మత ప్రచారకులు వచ్చి గ్రామానికి చెందిన మహిళల ను మతం మారాలంటూ ఒత్తిడి తెచ్చారని, ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వారిని గ్రామం నుండి పంపివేశామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ పై ఓ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయడం జరిగింద న్నారు. పవిత్రమైన దేవాలయం కొండపై గుర్తుతెలియని వ్యక్తులు సిలువ గుర్తు ఏర్పాటు చేశారని, ఈ విషయంలో కూడా వివాదం చెలరేగిందని గుర్తు చేశారు. ఇతర మతస్తుల నుండి తమ గ్రామస్తులను, దేవాలయాన్ని, గ్రామాన్ని రక్షించుకోవడం తమ అందరి బాధ్యత అని ఈ విషయాన్ని అధికారులు సహకరించాలని కోరారు. ఎవరైనా మతపరమైన ప్రచారం గానీ మతమార్పిడి పేరుతో ప్రజలకు మభ్యపెడితే కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హిందూ సంఘా నాయకులు వేముల సంతోష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా హిందూ సంఘం నాయకులు అక్కడికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపారు. లింగంపేట శ్రీనివాస్, అంకార్ సుధాకర్, వేముల సంతోష్, జిట్టవేణి అరుణ్ కుమార్ గాజోజు సంతోష్, వారికి సంఘీభావం తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా నిలుస్తాం

**- జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా**

**సూర్య.ఇల్లతకుంట**

జర్నలిస్టులందరికీ అండగాజిల్లా టియుడబ్ల్యూజే 143 నిలుస్తుందని నూతన అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన కమిటీ ఇల్లంతకుంట కు విచ్చేసిన సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు లాయక్ ఫాషా, కమిటీ సభ్యులను ఇల్లంతకుంట మండల యూనియన్ అధ్యక్షులు బొల్లం పర్శరాములు,వైస్ ప్రెసిడెంట్ ఎండి సలావోద్దిన్, మాజీ అధ్యక్షులు గుర్రాల మోహన్, సభ్యులు కలిసి షాలువాలు కప్పి సన్మానం చేశారు.ఇటీవల వేములవాడలో నిర్వహించిన మహాసభలు విజయవంతం చేసినందుకుగాను మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్టులకు మెమొంటాను లాయక్ పాషా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని. జర్నలిస్టుల హక్కుల సాధనకై పోరాటం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఫీ, ఉపాధ్యక్షుడు ఆలీ లకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే 143 మండల అధ్యక్షుడు బొల్లం పరశు రాం,ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు గుర్రాల మోహన్, ఎండి సలీం, దొడ్ల దేవేందర్, చేరాల రాజు, జంగటి శ్రీను,బొల్లం సాయిరెడ్డి లు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరంలో మెరిసిన మహిళ డిగ్రీ కళాశాల విద్య కుసుమాలు

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, (స్వయం ప్రతిపత్తి), జగిత్యాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రియా కుమారి, మనీష యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ సంచాలకులు, హైదరాబాద్ వైఎన్ కళాశాల, నర్సాపూర్ ,పశ్చిమగోదావరి, ఆంధ్ర ప్రదేశ్ సంయుక్తంగా ఈ నెల 03 నుండి 09వరకు నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. రామకృష్ణ శాలువా, పుష్పగుచ్ఛంతో వాలంటీర్లను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, జాతీయ సేవా పథకం వ్యక్తిత్వ నిర్మాణ వారధిగా వాలంటీర్ల ప్రతిభను పెంపొందిస్తూ ద్వారా సమాజానికి తన వంతు సేవను అందించేందుకు కృషి చేస్తుందని' తెలియజేశారు. జాతీయ సమైక్యత శిబిరంలో మెరిసిన జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల విద్య కుసుమాలు శ్రీయ కుమారి, మనీషాలను దీనికై కృషి చేసిన ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. జి. శ్రీలత, సంగీతా రాణి సుజాత లను అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు డా.ప్రమోద్ కుమార్, చంద్రయ్య , డా. వరప్రసాద్, డా. వాసవి, నీరజ, రామచంద్రం, మల్లికార్జున్, జమున తదితర అధ్యాపక బృందం వాలంటీర్లకు అభినందనలు తెలిపారు.




## గడపగడపకు రాజ్యాంగాన్ని చేర్చడమే బహుజన సేన ఎజెండా

**- జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహుజ నసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి గడపకు రాజ్యాంగం కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా వారి ఆర్గనైజేషన్ పనిచేస్తుందని, భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవడం కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకొని బాధ్యతలు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ కమిటీ, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు శ్రమించి దేశ ప్రజలకు రక్షణ కవచంగా భారత రాజ్యాంగాన్ని అందించా రనే విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులని, దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర కీలకమైందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు అశోక్, అంజయ్య, శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యా యులు వికృతి లక్ష్మీనారాయణ, గుడిసె మనోజ్ కుమార్, కిషోర్ మూలే, లక్కే సాగర్, జింక శ్రీనివాస్, గుడిసె అరుణ్, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, బండి రంజిత్, బండి శ్రీకాంత్, నేదూరి రాజు, అలువాల రాము, నేదూరి శ్రీకాంత్, షోయబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలేందుకు తీసుకోరు

**- మాట్ల మధు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రమోషన్లు,ఉద్యోగాలు ఇప్పిస్తానని బడుగు బలహీనర్గాల దగ్గర డబ్బులు దోచుకున్న కాంగ్రెస్ నేత మృత్యుంజయంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ నేత,మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు ప్రశ్నించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్ల మధు మాట్లాడుతూ ఉద్యోగాలు,ప్రమోషన్లు ఇప్పిస్తామని చాలామంది దగ్గర డబ్బులు వసూలు చేసిన కాంగ్రెస్ నాయకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. మృత్యుంజయం వ్యవహారంలో కేకే మహేందర్ రెడ్డికి సైతం వాటా అందినట్లు కనిపిస్తుందన్నారు.ఏ తప్పు చేయని బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న మీరు తప్పు చేసిన మీ నాయకులపై చర్యలు ఎందుకు తీసుకుంటలేరో చెప్పాలన్నారు. మాపై ఏటువంటి పిర్యాదులు రాకున్నా అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెట్టిస్తున్న కలెక్టర్ మరి వాళ్ళ సంగతేంటని మాట్ల మధు ప్రశ్నించారు. కలెక్టర్ ను ఒక్క మాట అనకున్నా తనపై కేసు నమోదు చేసారని అన్నారు. మృత్యుంజ యం,కేకే మహేందర్ రెడ్డిలపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో బిఆర్ఎస్ తరపున తీవ్ర ఆందోళనకు వెనుకాడమన్నారు.ఈ కార్యక్రమంలో కొయ్యడ రమేష్,చిలువేరు చిరంజీవి,ఇమ్మనేని అమర్ రావు,కంచర రవి గౌడ్, గుండు ప్రేమ కుమార్,కుర్మ రాజయ్య,ఆత్మకూరు చంటి,నీరటి బాబు,బండి జగన్,బండి దేవేందర్ యాదవ్,సయ్యద్ అఫ్రోజ్ లు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య గంభీరావుపేట**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు ఎస్ఐ ఎల్ శ్రీకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం పోలీసులు తనిఖీలు చేయగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను ఆపి ఇసుక తరలింపునకు అనుమతి పత్రాలు చూయించాలని అడిగారు. ట్రాక్టర్ నడుపుతున్న గోరంటాల కు చెందిన ఏండి అస్లాం కు డ్రైవింగ్ లైసెన్సు లేదు. పైగా వికలాంగుడు.ఇసుక అనుమతి ఒక ట్రాక్టర్ కు ఉండగా మరొక ట్రాక్టర్ తో ఇసుకను తరలిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో పట్టుకుని గంభీరావుపేట పోలీసస్టేషన్కు తరలించారు.ట్రాక్టర్ డ్రైవర్ ఎండీ అస్లాం అతని తండ్రి గౌస్ పాషా ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్ ఐ తెలిపారు.

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో మంథని ప్రభాకర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎల్ఓసి చెక్కును ఇప్పించారు. మంథని పట్టణానికి చెందిన మంథని ప్రభాకర్ కు గుండె వ్యాధి , బైపాస్ సర్జరీకి సంబంధించిన చికిత్స కై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో సహాయం కొరకు మంత్రి శ్రీధర్ బాబుకు తెలియపరచగా వెంటనే ఆయన సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి చెక్కును వారి వ్యక్తిగత సహాయకులు తో రోగి బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి,వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## వృద్ధులందరూ ఐడెంటిటి కార్డు పొందాలి

**సూర్య -కోరుట్ల**



వృద్ధులందరూ ఐడెంటిటీ కార్డు పొందాలి అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు. వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల సమావేశం అధ్యక్షులు రాచకొండ దేవయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఇట్టి సమావేశంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివానందం ,ప్రధాన కార్యదర్శి గాటేడి రాజమోహన్,బింగి లక్ష్మీకాంతం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జారీ చేయబడిన సీనియర్ సిటిజన్స్ ఐడెంటిటికార్డ్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వృద్ధులు ధైర్యంగా ఉండాలనివృద్ధుల తల్లిదండ్రులు సంరక్షణ చట్టాలను ఉపయోగించుకోవాలని 60 సంవత్సరాలు నిండిన వృద్ధులందరూ ఐడెంటిటి కార్డును పొందాలని ,వృద్ధుల సంక్షేమ సంఘాలలో చేరాలని, కొడుకులు ,కోడళ్ళు అల్లుళ్ళతో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఆర్డిఓ కార్యాలయాన్ని ఆశ్రయించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుచెన్న విశ్వనాథం,షికారి గంగాధర్ ,ఎండి సత్తార్, అశోక్ వాసాల గంగాధర్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు పోయినవి...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం వన్పల్లి గ్రామానికి చెందిన గునుకుల దేవేందర్ రెడ్డి అనే వ్యక్తి మంగళవారం వన్ పల్లి నుంచి ఎల్లారెడ్డిపేట వెళ్లే దారిలో సర్టిఫికెట్లు పోయినవి ఎవరికైనా దొరికినట్లైతే 7993575990 ఫోన్ నెంబర్కు ఫోన్ చేసి తెలుపగలరు.

## ఢిల్లీలోని ప్రముఖులను కలిసిన అడ్లూరి, గడ్డం వంశి

**సూర్య ధర్మపురి**







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, లోకసభ సభ్యులు రాహుల్ గాంధీని మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# రామగిరి ఖిల్లాలో 203.31 ఎకరాల భూమి తీసుకోవడానికి నోటిఫికేషన్ జారీ

**- మేడిపల్లిలో మొత్తం 243.29 ఎకరాల భూమి ఇండస్ట్రియల్ పార్క్ కొరకు**

**- ఈ భూములలో ఎలాంటి లావాదేవీలు చేపట్టరాదు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని మేడిపల్లి శివారు (రామగిరి ఖిల్లా) ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ కొరకు భూమిని తీసుకోవడానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మంథని ఆర్డీవో భూసేకరణ అధికారి ప్రాథమిక నోటిఫికేషన్ (పీ.ఎన్) జారీ చేశారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, కరీంనగర్ జోన్ ప్రతిపాదనలతో ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూసేకరణ చేయాలని నిర్ణయించారు. 61 సర్వే నెంబర్లతో 203.31 ఎకరాల భూమిని తీసుకొనుటకు నిర్ణయించారు. ఈ మేరకు సర్వే నెంబర్లు విస్తీర్ణం, రైతుల పేర్లతో కూడిన జాబితాను తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ




పంచాయతీ కార్యాలయం వద్ద నోటీసు బోర్డు పై అంటించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ భూమిని రైతుల నుండి తీసుకుంటున్నట్లు అధికారులు ప్రకటించారు. భూమి యొక్క ప్లాన్, వివరాలు జిల్లా కలెక్టర్, మంథని ఆర్డీవో కార్యాలయంలో ఉంచడం జరిగింది. ప్రాథమిక నోటిఫికేషన్ జారీ కావడంతో ఈ భూమిలలో ఎవరు ఎటువంటి లావాదేవీలు, తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు. రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉంటే నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుంచి 60 దినముల లోపు అభ్యంతరాలు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చు.

**- 39.38 ఎకరాల ప్రభుత్వ భూమి**

రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మేడిపల్లి శివారులో 39.38 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండస్ట్రియల్ పార్క్ కొరకు తీసుకుంటున్నారు. 140, 142, 143, 156 సర్వే నెంబర్లతో ఈ భూమి ఉంది. దీంతో 203.31 ఎకరాల పట్టాభూమి 39.29 ఎకరాల ప్రభుత్వ భూమిని కలుపుకుని మొత్తం మొత్తం 243.29 ఎకరాల భూమి ఇండస్ట్రియల్ పార్క్ కొరకు కేటాయించనున్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి, నిత్యావసర వస్తువులు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో మీటి ఈవెంట్స్ హైదరాబాద్ సీఈఓ అత్తాపురం తిరుపతి సంధ్యారాణి పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో నెలకు వంద ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం గురించి తెలుసుకుని వారి కుటుంబంలో జరిగే శుభ సందర్భాన్ని తోటి వారికి సహాయం చేయాలనే గొప్ప ఆలోచనతో పరీక్ష సామాగ్రి మరియు కెరీర్ గైడెన్స్ సంబంధించిన వివరాలతో కూడిన చాట్ ను పంపిణీ చేయడం జరిగింది. సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పరీక్షలకు చదవడానికి ముందే గోల్ సెట్ చేసుకోవడం వల్ల చదవాలని అనిపిస్తుందని, చదివేటప్పుడు చదువుతున్న




అంశాన్ని ఒక బొమ్మలాగా మనసులో వేసుకొంటే దేని తరువాత ఏమి రాయలో బాగా గుర్తు ఉంటుందని, చదివేటప్పుడు జవాబుల్లో ముఖ్యమైన అంశాలను వాటిని ఒక దగ్గర రాసుకోవడం వల్ల రివిజన్ చేసేటప్పుడు చాలా ఉపయోగపడుతుందని, ఏదైనా సబ్జెక్ట్ లో సందేహం వస్తే మొదట మీరు ప్రయత్నం చేయండి, అప్పటికి అర్థం కాకపోతే అప్పుడు టీచర్ లను తెలుసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో చదువుకోవాలి కదా అని తిండిని నిద్రని నిర్లక్ష్యం చేయకూడదని, పరీక్షల సమయంలో కూడా ఆరు గంటలపాటు నిద్ర ఉండేట్టు చూసుకోవాలని సూచించారు. నిద్ర మేల్కొని చదివితే తీరా పరీక్ష ముందు ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుందన్నారు. తిండి విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. యువ బలగం ప్రతినిధి బుడిగే క్రాంతి మాట్లాడుతూ పెళ్లి రోజు పురస్కరించుకుని సింగరేణి యువ బలగం ద్వారా సేవా కార్యక్రమాలు చేసే అవకాశం ఇచ్చిన మీటి ఈవెంట్స్ హైదరాబాద్ సీఈఓ అత్తాపురం తిరుపతి సంధ్యారాణి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రామకృష్ణ, మల్కాల భారత్ భవ్య, విమల, మదాసీ శ్రీను, కోమకుల శ్రీనివాస్, గౌడ సత్తయ్య, మంద సురేష్ పాల్గొన్నారు.

# మార్చి 1 నాటికి ఏటీసీ సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**- లేబర్, ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను మార్చి 1,2025 నాటికి పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను మార్చి 1,2025 నాటికి పూర్తి చేయాలని, నిర్మాణ పనులు పూర్తి చేసిన



తర్వాత పరికరాలను అమర్చేందుకు చర్యలు తీసుకొవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.పెద్దపల్లి ఐటిఐ కేంద్రం విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఐటిఐ సెంటర్‌కు ఉన్న విద్యుత్ బకాయిలు 15 లక్షల 80 వేల రూపాయలను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఐటిఐ సెంటర్ ప్రహరి కూడా మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అనంతరం ఏటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్‌తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ మొక్కలు నాటారు.ఈ పర్యటనలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను ఎర చూపి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కాంగ్రెస్ పార్టీ నాయకులు పథకాలను ఎర చూపి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా కొండు లక్ష్మణ్ మాటాడుతూ రత్నాపూర్ మేడిపల్లి శివారులో గల భూములను లాక్కునే ప్రయత్నంలో భాగంగానే, రత్నాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఈ నాలుగు అభివృద్ధి పథకాలను ఎరగా చూపిస్తూ గ్రామ రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారని, ఇది ఒకవేళ అబద్ధమైతే కాంగ్రెస్ నాయకులు భూములు ఎక్కడికి పోవు అని హామీ ఇస్తూ ప్రెస్ నోట్ విడుదల చేసే దమ్ముందా అని ఆయన డిమాండ్ చేశారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నామని ప్రకటిస్తే, కేవలం రత్నాపూర్ గ్రామానికి 330 పైచిలుకు కేటాయిస్తే మంథని నియోజకవర్గంలోని మిగతా గ్రామాల పరిస్థితి ఏంటో నాయకులు చెప్పాలని ప్రశ్నించారు. రత్నాపూర్ గ్రామానికి చెందిన దళితులు, గ్రామ రైతులు గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము సాగు చేసుకునే సుమారు 180 ఎకరాల భూములను కోల్పోయామని గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న భూములను కూడా లాక్కుంటుందేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ యొక్క భూమి విషయం గ్రామంలో పెద్ద చర్చనీయాంశమైందని, దీనికి సంబంధించి కాంగ్రెస్ నాయకులు ఏమి జవాబు ఇస్తారని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

## 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**- డిఎల్పీఓ కొమ్మెర సతీష్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం జల్లారం గ్రామంలో ఈ నెల 15వ తేదీ లోపు 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని మంథని డిఎల్పీఓ కొమ్మెర సతీష్ కుమార్ అన్నారు. గ్రామంలో పర్యటించి తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులనీ, పారిశుద్ధ్య పనులనీ సందర్శించారు. తదనంతరం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అలాగే 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఎస్ డబ్ల్యుఏం షెడ్ నిర్వహణ పై పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసి సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయాలనీ, 100 శాతం మొలకెత్తే విధంగా చూడాలని పలు సూచనలు చేశారు. వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి నజుమా, సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**- వ్యవసాయాధికారి బండి ప్రమోద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకుర్తి వ్యవసాయాధికారి బండి ప్రమోద్ అన్నారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలలో వ్యవసాయాధికారి బండి ప్రమోద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శ్రీరామ ట్రేడర్స్(పాలకుర్తి),వాసవి ఫెర్టిలైజర్ (బసంత నగర్), ఓం సాయి ఫెర్టిలైజర్స్ (కుక్కల గూడూరు), శ్రీ ఆంజనేయ ఫెరిలైజర్స్ (కుక్కలగూడూరు) లో యూరియా రికార్డులు తనిఖీ చేశారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ప్రాథమిక సహకార సంఘమైన కన్నాల మరియు మేడిపల్లి సంఘం ద్వారా (కుక్కల గూడూరు గ్రామంలో మరియు ఈసాలతక్కలపల్లి లో గ్రామ బ్రాంచ్ లైసెన్స్ కలిగి ఉన్న ) కేంద్రాలు నందు మరియు డీసీఎంఎస్ పుట్నూరు ద్వారా రైతులకు ఎరువుల సరఫరా నిరంతరం చేస్తోందని, యాసంగిలో రైతులకు సరఫరా చేయాల్సిన ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు లేదా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు డీలర్ లైసెన్స్ సస్పెండ్ కి గురవుతుందన్నారు. రికార్డులో ఉన్న స్టాక్, గోదాములో ఉన్న సరుకులను సక్రమంగా ఉన్నాయా? లేదా? అని పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మండలంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ తెలియచేసారు.

## జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్ ను సన్మానించిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌ని నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రిన్సిపాల్‌గా బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది.

## సీఎంపీఎఫ్ కమిషనర్‌ను కలిసిన గుర్తింపు కార్మిక సంఘం నేత సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) కమీషనర్ పచౌరి ని మంగళవారం సింగరేణి కాలరీస్ లోని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య కలిసి పలు సమస్యలపై చర్చించారు. సింగరేణి లో 2021 జూలై 1 నుంచి పదవి విరమణ చేసిన ఉద్యోగుల యొక్క సవరించిన పెన్షన్ ను వెంటనే చెల్లించాలని, పెన్షన్ ఏరియర్స్ బకాయిలు కూడా చెల్లించాలని, జనవరి నుంచి నిలిపి వేసిన పెన్షన్లు వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కమిషనర్ ను కోరారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఈ నెలలో బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన రెగ్యులర్ పెన్షన్ ను జీవన్ ప్రమాణ్ పత్రాలు ఆన్ లైన్ లో ఇచ్చినప్పటికిని ఎందుకు జమ చేయలేదని ఆయన కమీషనర్ ను ప్రశ్నించారు. పెన్షన్లు జమ చేయక పోవడం వల్ల చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వెంటనే నిలిపి వేసిన రెగ్యులర్ పెన్షన్లు రిటైర్డ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, అదే విధంగా పదకొండవ వేజ్ బోర్డు లో దాదాపు వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగుల సవరణ పెన్షన్ ను వెంటనే చెల్లించాలని, పెరిగిన సవరణ పెన్షన్ ఏరియర్స్ కూడా చెల్లించాలని ఆయన కమీషనర్‌ను కోరారు.